జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 21 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## భారత వాయుసేన స్వరూపాన్నే మార్చే ప్రతిపాదన

- పుతిన్ పర్యటనకు ముందు రష్యా కీలక అడుగు
- భారత్‌కు రష్యా నుంచి కీలక సైనిక ఆఫర్
- సుఖోయ్-57 స్టెల్త్ ఫైటర్ జెట్ టెక్నాలజీ బదిలీకి సంసిద్ధత
- పుతిన్ భారత పర్యటనకు ముందే కీలక పరిణామం

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తప్పదా

- మరోసారి తెరపైకి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం
- ఎన్ని వేల కోట్లు తెచ్చి పోసినా లాభాలు రాకుండా తెల్లఏనుగులా మారితే ఎంత కాలం అని భరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా వ్యాఖ్యానించడం చర్చనీయాంశమవుతోంది.
- గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల్లో మునిగిపోయింది
- 2024లో రూ.4,000 కోట్లు నష్టం వచ్చింది
- కేంద్రం ఫిబ్రవరి 2025లో రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది
- నవంబర్ జీతాలు ప్రొడక్షన్ టార్గెట్‌లకు లింక్ చేశారు




**విశాఖపట్టణం**

ఆంధ్రప్రదేశ్‌లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం మరోసారి తెరపైకి వస్తోంది. ఎన్ని వేల కోట్లు తెచ్చి పోసినా లాభాలు రాకుండా తెల్లఏనుగులా మారితే ఎంత కాలం అని భరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా వ్యాఖ్యానించడం చర్చనీయాంశమవుతోంది. సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ముగింపు సమయంలో మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, ప్లాంట్‌ను 'వైట్ ఎలిఫెంట్' - మిగతా3లో



# మళ్లీ వానలు..

**టోల్ ఫ్రీ నెంబర్లు విడుదల**

**నవంబర్ 27 నుంచి 29వ తేదీ వరకు మూడు రోజులు పాటు భారీ వర్షాలు**

**కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం**

**వరి కోతల నేపథ్యంలో ముందుగానే వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు విపత్తు నిర్వహణ సంస్థ సూచన**

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను వరుణ దేవుడు వీడడం లేదు. మొన్న ముంథా తుఫాన్ సృష్టించిన ఆస్తి నష్టం అంతా ఇంతా కాదు. తాజాగా మళ్లీ ఏపీలో భారీ వర్షాలు కురవనున్నాయి. అది కూడా ఒకటి, రెండు కాదు.. వరుసగా మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ గురువారం అమరావతిలో వెల్లడించింది. నవంబర్ 27 నుంచి 29వ తేదీ వరకు అంటే.. గురు, శుక్రు, శనివారాల్లో.. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో - మిగతా3లో



## రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం తగదు

- 'బిల్లుల' అంశంపై సుప్రీం కీలక తీర్పు
- గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి.
- గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు
- కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు
- కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడి



## అల్ ఫలాహ్ వర్సిటీ వ్యవస్థాపకుడిపై మరో ఫ్రాడ్ కేసు

- టెర్రర్ ఫండింగ్‌తో సంబంధాలు
- టెర్రర్ ఫండింగ్ కేసులో అల్ ఫలాహ్ వర్సిటీ వ్యవస్థాపకుడు జావేద్ అరెస్ట్
- నకిలీ అక్రిడిటేషన్‌తో రూ.415 కోట్లు వసూలు చేశారని ఈడీ ఆరోపణ
- తాజాగా భోపాల్‌లో రూ.2 కోట్ల మోసం కేసు నమోదు
- 24 ఏళ్ల నాటి చిట్ ఫండ్ కేసులోనూ నిందితుడిగా సిద్ధిఖీ
- డిసెంబర్ 1 వరకు ఈడీ కస్టడీకి జావేద్ సిద్ధిఖీ

## బాబా బోధనలు మంచి పనుల కోసం ప్రేరణ ఇస్తూనే ఉంటాయి

**ఆకలితో ఉన్న వ్యక్తికి ఆధ్యాత్మికతను బోధించకండి.. ముందుగా సేవ చేయండి**

**సేవా భావరణ ప్రేరణ చెందేందుకే ఇక్కడి వచ్చా**

**జీవితంలో శాంతి ఎంతో ముఖ్యం**

**సత్యసాయి బాబా జయంత్యుత్సవాల్లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**



**పుట్టపర్తి**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీవితం, ఆయన బోధించిన విలువలు మానవాళిని నెరవెంట నడిపిస్తూ, మంచి పనులు చేయడానికి నిరంతరం ప్రేరణనిస్తూనే ఉంటాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన గురువారం పుట్టపర్తి సాయికుల్వంత హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. శ్రీ సత్య సాయి బాబా బోధనల ప్రభావంతో తన హృదయాన్ని తాకిన అనుభూతులను పంచుకున్నారు. తాను ఎవరినీ బోధించటానికి రాలేదని, ఇక్కడి భక్తి, విలువలు, సేవా భావాన్ని - మిగతా3లో

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్



- ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుంది
- మారేడుమిల్లి ఎన్‌కౌంటర్లలో మేం విజయం సాధించాం
- జూన్‌లో ఒక ఎక్స్చేంజ్ ఫైర్ జరిగింది
- సరెండర్ కావాలని గతంలోనే చెప్పాం
- రెండు ఆపరేషన్లలో అన్ని పోలీస్ విభాగాలు సక్సెస్‌గా పనిచేశాయి
- రాష్ట్రాన్ని, దేశాన్ని మావోయిస్టు రహితంగా మార్చుతాం
- డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

**అమరావతి/అల్లూరి**

ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. మొత్తం 50 మంది మావోయిస్టులను అరెస్టు చేశామన్నారు. రెండు ఆపరేషన్లలో అన్ని పోలీస్ విభాగాలు సక్సెస్‌గా పనిచేశాయన్నారు. ఆపరేషన్‌లో భారీ పేలుడు పదార్థాలు లభ్యమమైనట్లు డీజీపీ తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన - మిగతా3లో



## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్

- హాజరైన మోదీ, చంద్రబాబు
- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

# ఆరేళ్ల తర్వాత కోర్టు మెట్లెక్కిన జగన్



- విచారణకు వ్యక్తిగతంగా హాజరు
- అక్రమాస్తుల కేసులో నాంపల్లి సీబీఐ కోర్టుకు వచ్చిన జగన్
- వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న జగన్ వినతిని తిరస్కరించిన కోర్టు
- సాధారణ ఎమ్మెల్యేగా కోర్టుకు హాజరైన మాజీ సీఎం

**అమరావతి**

వైసీపీ అధినేత జగన్ సుమారు ఆరేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సీబీఐ కోర్టు మెట్లెక్కారు. అక్రమాస్తుల కేసుకు సంబంధించి హైదరా బాద్‌లోని నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట ఆయన వ్యక్తిగతంగా హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు పొందిన జగన్, ఎన్నికల అనంతరం కూడా అదే మినహాయింపును - మిగతా3లో

# రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం తగదు



**ఢిల్లీ:** రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నల (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్)పై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది.

**సుప్రీం తీర్పులో కీలక అంశాలివే..**

గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. 1. బిల్లులకు సమ్మతి తెలియజేయడం 2. కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం 3. బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం

ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదు.

గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది.

నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుంది.

గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.

వివాదం లేకుండా ఉండాలంటే వీలునామా రాయాలి

పెండింగ్ బిల్లుల అంశం పూర్వాపరాలివీ..

శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశించింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# శబరిమలలో భక్తుల రద్దీ దృష్ట్యా..
# రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందం



శబరిమలలో నెలకొన్న భక్తుల రద్దీ విషయమై ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే శబరిమలలో తొలి జాతీయ విపత్తు నిర్వహణ దళం విధుల్లోకి చేరింది. ఈ మేరకు ప్రాంతీయ రిస్పాన్స్ సెంటర్‌కు చెందిన 4వ బెటాలియన్‌లోని 30 మంది సభ్యుల బృందం నవంబర్ 19న సన్నిధానానికి చేరుకుంది. ప్రస్తుతం వారు మెట్లు ప్రాంతం మరియు నడక మార్గాల వద్ద మోహరించారు. ఒకేసారి ప్రతి ప్రాంతంలో ఐదుగురు చొప్పున విధుల్లో ఉన్నారు. చెన్నై నుంచి వచ్చిన 38 మంది సభ్యుల మరో బృందం కూడా నిన్న రాత్రి చేరుకుంది. యాత్రికులకు సీఆర్పీ సహా అత్యవసర వైద్య సహాయం అందించేలా ప్రత్యేక శిక్షణ తీసుకున్న బృందం. అలాగే ఫస్ట్ ఎయిడ్ కిట్లు, స్ట్రెచర్లు తదితర సామగ్రిని సిద్ధం చేశారు కూడా. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించడంతో పాటు, రక్షణ కార్యక్రమాలను సమన్వయం చేసేలా అప్రమత్తంగా ఉన్నారు. అలాగే ఈ బృందం శబరిమల ఏడీఎం పోలీసుల ప్రత్యేక అధికారి ఇచ్చే సూచనల మేరకు పనిచేస్తుందని ఇన్‌స్పెక్టర్ జీసీ ప్రసాద్ తెలిపారు.

కట్టుదిట్టమైన ఆంక్షలు..

ప్రస్తుతం శబరిమలలో మరిన్ని ఆంక్షలు విధించారు. స్పాట్ బుకింగ్ 20 వేల మందికి పరిమితం చేశారు. పంపా చేరుకున్న భక్తులు తమ శబరిమల దర్శనాన్ని పూర్తి చేసుకుని నిర్ణీత సమయంలోపు తిరిగి వస్తారు. అధికంగా వచ్చే వారికి మరుసటి రోజు దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారుల పేర్కొన్నారు. నీలక్కల్ నుంచి పంపా వరకు ప్రవేశం పరిమితం చేసినట్లు తెలిపారు. భక్తులకు నీలక్కల్‌లో వసతి సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొంది ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు.

# అల్ ఫలాహ్ వర్సిటీ వ్యవస్థాపకుడిపై మరో ఫ్రాడ్ కేసు



టెర్రర్ ఫండింగ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు జావేద్ అహ్మద్ సిద్ధిఖీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే 13 రోజుల ఈడీ కస్టడీలో ఉన్న ఆయనపై తాజాగా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో రూ.2 కోట్ల మోసం కేసు నమోదైంది. దీంతో ఆయన అక్రమాల చిట్టా ఒక్కొక్కటిగా బయటపడుతోంది. వర్సిటీకి నకిలీ అక్రిడిటేషన్లు ఉన్నాయని, చట్టబద్ధమైన గుర్తింపు పొందినట్లు తప్పుడు ప్రచారాలు చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసగించారని సిద్ధిఖీపై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసం ద్వారా ఆయన సుమారు రూ.415.10 కోట్లు అక్రమంగా సంపాదించినట్లు ఈడీ గుర్తించింది. ఈ వ్యవహారంలో ఢిల్లీ బ్లాస్ట్ కేసుతో ఆయనకు సంబంధాలు ఉన్నాయనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ఈ ఆరోపణలపై ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. ఆదివారం సిద్ధిఖీని అరెస్ట్ చేసి, డిసెంబర్ 1 వరకు కస్టడీకి తీసుకుంది. ఇక, భోపాల్‌లో నమోదైన కొత్త కేసు 24 ఏళ్ల నాటిది. 1997-2001 మధ్య కాలంలో సిద్ధిఖీ, అతని సోదరుడు హమూద్ సిద్ధిఖీ ఒక చిట్ ఫండ్ కంపెనీని నడిపి, డబ్బు రెట్టింపు చేస్తామని ప్రజల నుంచి భారీగా వసూలు చేసి పరారయ్యారని పోలీసులు తెలిపారు. గ్యాస్ బాధితులకు చెందిన నిధులతో కూడా ఉడాయించారని ఆరోపణలున్నాయి. పాత కేసులో సిద్ధిఖీ ముందస్తు బెయిల్ పొందగా, ఆయన సోదరుడు నిర్దోషిగా విడుదలయ్యారు. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని మో కంటోన్మెంట్ బోర్డు అధికారులు సిద్ధిఖీ పూర్వీకుల ఇంటికి నోటీసులు జారీ చేశారు. ఆ ఇంటిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని, వాటిని తొలగించాలని నోటీసులో ఆదేశించారు. దర్యాప్తు సమయంలో యూనివర్సిటీకి సంబంధించిన అడ్మిషన్లు, ఫీజుల రికార్డులను సిద్ధిఖీ మార్చే అవకాశం ఉందని ఈడీ కోర్టులో వాదించింది.

# కర్ణాటకలో మళ్లీ తెరపైకి ముఖ్యమంత్రి మార్పు అంశం




కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటిన నేపథ్యంలో డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలు ఈరోజు దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై గత కొన్ని నెలలుగా చర్చ జరుగుతోంది. రెండున్నర సంవత్సరాలు పూర్తయినందున సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశమివ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. అయితే, పార్టీలో ముఖ్యమంత్రి మార్పు అంశాన్ని సిద్ధరామయ్య, శివకుమార్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ వస్తున్నారు. తాజాగా, డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి మార్పు అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచేందుకు యోచిస్తున్నట్లుగా మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇచ్చిన హామీ ప్రకారం డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం ఎమ్మెల్యేలు పార్టీ అధిష్ఠానాన్ని కోరనున్నారని సమాచారం. ఈ మేరకు ఎమ్మెల్యేలు ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి తమ డిమాండ్‌ను ఆయన దృష్టికి తీసుకువెళ్లనున్నారు. రేపు ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్‌ను కూడా కలుస్తారని సమాచారం. ఢిల్లీకి వెళ్లిన డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలలో దినేశ్ గూలిగౌడ, రవి గణిగ, గుబ్బి వాసు ఉండగా, అనేకల్ శివన్న, నేలమంగళ శ్రీనివాస్, ఇక్బాల్ హుస్సేన్, కునిగల్ రంగనాథ్, శివగంగ బసవరాజు, బాలకృష్ణ తదితరులు రేపు ఉదయం చేరుకోనున్నారని సమాచారం. "నేను ఢిల్లీకి వెళ్లి బంగారం, వజ్రాలు ఏమైనా అడుగుతానా ఏమిటి? మా నాయకుడు డీకే శివకుమార్ కోసమే దేశ రాజధానికి వెళుతున్నాన"ని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ జాతీయ మీడియాతో అన్నారు. అంతకుముందు, డీకే సోదరుడు సురేశ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన మాటను నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నామని వ్యాఖ్యానించారు.

## భారత వాయుసేన స్వరూపాన్నే మార్చే ప్రతిపాదన



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే నెల భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో, భారత వాయుసేన భవిష్యత్తును మార్చేసే ఒక కీలక సైనిక ప్రతిపాదనను మాస్కో తెరపైకి తెచ్చింది. ఐదో తరం సుఖోయ్-57 స్టెల్త్ ఫైటర్ జెట్‌కు సంబంధించిన పూర్తి టెక్నాలజీని బదిలీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. ఇప్పటివరకు ఏ దేశం కూడా ఇంతటి ఉన్నత స్థాయి రక్షణ సాంకేతికతను భారత్‌కు అందించడానికి ముందుకు రాలేదు. రష్యా ప్రభుత్వ రంగ రక్షణ సంస్థ రోస్‌టెక్ సీఈఓ సెర్గీ చెమెజోవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. దుబాయ్ ఎయిర్ షో 2025 సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలుత రష్యాలో తయారైన సుఖోయ్-57 ఫైటర్లను భారత్‌కు సరఫరా చేసి, ఆ తర్వాత దశలవారీగా వాటి ఉత్పత్తిని పూర్తిగా భారత్‌కు తరలిస్తామని తెలిపారు. అంతేకాకుండా, సింగిల్ ఇంజిన్ స్టెల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ అయిన సుఖోయ్-75 చెక్‌మేట్‌ను కూడా భారత్‌కు ఆఫర్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇంజిన్లు, సెన్సార్లు, ఏఈఎస్ఏ రాడార్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ, స్టెల్త్ మెటీరియల్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేస్తామని రష్యా స్పష్టం చేసింది. భారత్‌పై ఆంక్షలు ఉన్నప్పుడు కూడా ఆయుధాలు సరఫరా చేసి అండగా నిలిచామని, ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా బలమైన భాగస్వామ్యం ఉందని చెమెజోవ్ గుర్తుచేశారు. పాశ్చాత్య దేశాలు నిరాకరిస్తున్న కీలక టెక్నాలజీని రష్యా ఆఫర్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. డిసెంబర్‌లో జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం పుతిన్ భారత్‌కు రానున్నారు. ఈ పర్యటనలో రక్షణ రంగానికి సంబంధించి కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన సన్నాహక చర్చలు ప్రారంభమయ్యాయి.

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్



జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది. నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

## బిహార్ ఎన్నికల్లో ఓటమి.. ప్రశాంత్ కిశోర్ మౌనవ్రతం



బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది. ఎన్నికల ఫలితాలకు బాధ్యత వహిస్తూ ప్రశాంత్ కిశోర్ ఒకరోజు మౌనవ్రతం చేపట్టారు. ప్రధాని మోదీ, ఎన్డీయే నాయకుల సమక్షంలో నీతీశ్ కుమార్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ప్రశాంత్ కిశోర్ ఈ వ్రతం చేపట్టడం గమనార్హం. ఇటీవల ప్రశాంత్ కిశోర్ విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ పరాజయానికి 100 శాతం బాధ్యత తనదేనన్నారు. తప్పిదాలను సరిదిద్దుకుని తిరిగి మరింత బలంగా వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. ఈ క్రమంలోనే ఒకరోజు మౌనవ్రతం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆ ప్రకటన ప్రకారం.. తాజాగా భితిహర్వా గాంధీ ఆశ్రమంలో ఈ మౌనవ్రతాన్ని చేపట్టారు. ఇది ఈరోజు మొత్తం కొనసాగుతుందని పార్టీ తెలిపింది. ఇక, ఇటీవల ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ.. అధికార కూటమిపై ప్రశాంత్ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు ప్రతి నియోజకవర్గంలో 60వేల మంది లబ్ధిదారులకు నీతీశ్ ప్రభుత్వం రూ.10వేలు చొప్పున ఇవ్వకుంటే ఆ పార్టీ 25 స్థానాలకే పరిమితమయ్యేదన్నారు. ఓట్లు పొందకపోవడం నేరం కాదని, అయితే.. అవినీతి, విభజన రాజకీయాలు మాత్రం తాను చేయలేదని అధికార పక్షాన్ని ఉద్దేశిస్తూ విమర్శించారు.

నీతీశ్ 10.0.. బిహార్‌లో కొలువుదీరిన ఎన్డీయే సర్కార్

ఇక, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 సీట్లకు గాను.. 202 సీట్లు దక్కించుకొని ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. నేడు రాష్ట్రంలో ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. పట్నాలోని గాంధీ మైదానంలో నీతీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు.

# పరకామణి కేసు టార్గెట్ కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డేనా



**తిరుమల :** రెండు కీలక కేసులు. వాటి చుట్టే రచ్చ. తిరుమల శ్రీవారి కొండంత రాజకీయం. అటు పరకామణి చోరీ కేసు..ఇటు కల్తీ నెయ్యి ఇష్యూ..రెండూ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఎన్నికలకు ముందు పరకామణి వివాదం రచ్చకెక్కితే..ఎలక్షన్ అయిపోయాక కల్తీ నెయ్యి ఎపిసోడ్ కాక రేపుతూ వస్తోంది. ఫైనల్‌గా రెండు కీలక కేసుల్లో దర్యాప్తు నెక్ట్ లెవల్‌కు చేరుకుంటోంది. పరకామణి చోరీ కేసు జఠిలం అవుతోందా? కల్తీ నెయ్యి కేసు లాస్ట్ స్టేజ్‌లో ఉందా? ఈ రెండు కేసుల్లో ఆ ఇద్దరే టార్గెట్టా?రెండు కీలక కేసుల చుట్టూ కొండంత వివాదం అవుతోంది. అసలే కోట్లాది మంది భక్తులు విశ్వసించే తిరుమల శ్రీవారికి సంబంధించిన ఇష్యూస్. ఒకటి పరకామణి చోరీ కేసు. రెండోది కల్తీ నెయ్యి ఘటన. పరకామణి చోరీ కేసు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పెద్ద వివాదం అయింది. అప్పుట్లో అది సెటిల్ అయినా లేటెస్ట్‌గా మూడు నెలల నుంచి పెద్ద చర్చగా కొనసాగుతోంది. పరకామణి చోరీ చేసిన వ్యక్తి ఆస్తుల జప్తు..అతని ఆస్తులపై ఏసీబీ దర్యాప్తు ఇలా రోజుకో డెవలప్‌మెంట్ జరుగుతుండగానే..సాక్షి సీఐ సతీష్ మృతి చెందడంతో కేసు కొత్త టర్న్ తీసుకున్నట్లు అటు సతీష్‌ది ఆత్మహత్య అని వైసీపీ..హత్య అని టీడీపీ డైలాగ్ వార్‌కు దిగుతున్నాయి. టీడీపీ ఓ అడుగు ముందుకేసి వైసీపీ నేతలు భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డే..సతీష్‌ను చంపించారని కూడా ఆరోపిస్తోంది. ఇంకా పోలీస్ దర్యాప్తు కొనసాగుతుండగానే..సతీష్ డెత్ మిస్టరీ చుట్టూ రాజకీయం రంకెల్లు వేస్తోంది.మరోవైపు పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. విచారణకు హాజరయ్యేందుకు వెళ్తుండగా సీఐ సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో..ఈ కేసులో నిందితుడు రవికుమార్‌తో పాటు సాక్షులకు భద్రత కల్పించాలని హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణి చోరీ కేసు విచారణ ముగిసే వరకు సాక్ష్యులకు ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆర్డర్స్ ఇచ్చింది న్యాయస్థానం. అయితే వైసీపీ నేత భూమన కరుణాకరెడ్డి టార్గెట్‌గానే పరకామణి కేసు కొనసాగుతోందన్న టాక్ వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి..టీటీడీ పనితీరు బాలేదంటూ పదేపదే మీడియా ముందు వాలిపోతూ ఆరోపణలు, విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే గోశాల, విష్ణుమూర్తి విగ్రహం ఇష్యూలో భూమన టీటీడీపై సీరియస్ అలిగేషన్స్ చేశారు. ఆ తర్వాత ఆయనపై కేసులు, నోటీసులు, విచారణ అంటూ హడావుడి నడిచింది.అయితే భూమన ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే పరకామణి కేసును ప్రైవేటు సెటిల్‌మెంట్ చేశారని..నిందితుడు రవికుమార్ ఆస్తుల విషయంలో ఏదో గోల్‌మాల్ ఉందన్న ఆరోపణలు వ్యక్తం చేస్తోంది టీడీపీ. ఈ క్రమంలోనే సతీష్‌ది ఆత్మహత్య అంటూ భూమన చేసిన వ్యాఖ్యలను కూడా టీడీపీ అస్త్రంగా వాడుకుంటుంది. సతీష్‌ది హత్యా? ఆత్మహత్యా? లేక ఆకస్మిక మరణమా అని పోలీసులు తేల్చకముందే ఆత్మహత్య అని భూమన ఎలా చెప్పగలుగుతున్నారని ప్రశ్నిస్తోంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా పరకామణి కేసుపై రియాక్ట్ అయ్యారు. పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారించాలని ప్రభుత్వానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఇక తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై కూడా ఇప్పటికీ తీవ్ర దుమారం నడుస్తూనే ఉంది. గత ఎన్నికల తర్వాత వెలుగులోకి వచ్చిన కల్తీ నెయ్యి కేసు ఇప్పటికీ కాక రేపుతోంది. ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ అప్పన్న అరెస్ట్ అయ్యాడు. ఆయనను కస్టడీకి తీసుకుని సిట్ విచారించింది. వైవీతో సంబంధం ఎలా ఏర్పడింది? తిరుమల వ్యవహారాలతో మీకేం పని? అంటూ ఆరా తీసినట్లు తెలుస్తోంది. అప్పన్న బ్యాంకు ఖాతాలో రూ. 4.69 కోట్లు ఎలా జమయ్యాయని ప్రశ్నించినట్లు టాక్.తిరుమలకు నెయ్యి సప్లై..ఆర్డర్స్..వాటితో వైవీ సుబ్బారెడ్డికి ఏమైనా ప్రమేయం ఉందా అని కూపీ లాగారాట. ఇక ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డిని సిట్ విచారించింది. ఈ క్రమంలోనే వైవీ సుబ్బారెడ్డికి కూడా సిట్ నోటీసులు ఇచ్చింది. అనారోగ్యంగా ఉన్నట్లు వైవీ.. అధికారులకు ఇన్ఫామ్ చేయడంతో..సిట్ అధికారులు హైదరాబాద్‌లోని ఆయన ఇంటికే వెళ్లి విచారించాలని నిర్ణయించారు. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి ఏం చెప్పబోతున్నారు? ఆయన పీఏ చెప్పిన విషయాలపై సిట్ ఎలాంటి ప్రశ్నలు వేయనుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి పాత్ర ఉందని తేలితే మాత్రం ఈ కేసులో సంచలనాలు పక్కా. కల్తీ నెయ్యి వివాదంపై ఇప్పటికే కూటమి, వైసీపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది.అయితే అటు పరకామణి కేసులో భూమన..ఇటు కల్తీ నెయ్యి కేసులో వైవీ సుబ్బారెడ్డి అలిగేషన్స్ ఎదుర్కొంటుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. పైగా ఈ ఇద్దరు నేతలు వైసీపీ అధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. ఈ ఇద్దరిని కార్నర్ చేసి..జగన్‌ను ఇరకాటంలో పెట్టేందుకు కూటమి స్కెచ్ వేస్తోందన్న టాక్ వినిపిస్తోంది. పరకామణి కేసు..ఇటు కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో రాబోయే రోజుల్లో ఎలాంటి డెవలప్‌మెంట్స్ ఉంటాయో చూడాలి.

# జగన్ కంచుకోటలో మౌనరాగం



**కడప :** జగన్ సొంత ఇలాకా. ఒకప్పుడు వైసీపీదే హవా. గత ఎన్నికల నుంచి సీన్ మారిపోయింది. తొలి గడప కడపలో టీడీపీ సత్తా చాటుతూ వస్తోంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ బై ఎలక్షన్‌లో కూడా వైసీపీ పట్టు నిలుపుకోలేక పోయింది. ఇక ఓటమి తర్వాత ఫ్యాన్ పార్టీ లీడర్లంతా గప్ చుప్ అయ్యారట. ఒకరిద్దరు నేతలు తప్ప..మిగతా లీడర్లు అంతా సైలెంట్‌గానే ఉండిపోతున్నారట. జగన్ కంచుకోటలో నేతల మౌనరాగమెందుకు? మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలను గాలికి వదిలేస్తే క్యాడర్ పరిస్థితి ఏంటివైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడప. రాష్ట్రమంతా ఒకఎత్తు.. కడప మాత్రం జగన్‌కు చాలా స్పెషల్. ఎందుకంటే అది ఆయన రాజకీయ క్షేత్రం. తాతలు, తండ్రుల కాలం నుంచి ఆధిపత్యం చలాయించిన ప్రాంతం. అధికారం ఉన్నా లేకున్నా జగన్ ఫ్యామిలీ, ఆయన అనుచరవర్గం గుప్పెట్లోనే ఉండేది కడప జిల్లా. కానీ గత ఎన్నికల్లో పవర్ పోయినప్పటి నుంచి పరిస్థితి మారిపోయింది. 2024లో ఓటమి తర్వాత..ఒకరిద్దరు మినహా కడప జిల్లాలోని మిగతా వైసీపీ లీడర్లంతా సైలెంట్‌గా ఉండిపోతున్నారట.అపొజిషన్ పార్టీ నేతలు కావాలనే సైలెంట్‌గా ఉంటున్నారా? లేక ఇప్పుడు లైమ్‌లైట్‌లో ఉండొద్దనే మౌనంగా ఉండిపోతున్నారా అన్న చర్చ జరుగుతోంది. ఉమ్మడి కడప జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 2014 నుంచి 2019 వరకు కడప జిల్లాలో మెజార్టీ స్థానాలు వైసీపీ ఖాతాలోనే ఉండేవి. 2014 ఎన్నికల్లో ఒక్క రాజంపేట మినహా అన్నింటా వైసిపి గెలిచింది. ఇక 2019 లో జిల్లా అంతా ఫ్యాన్ పార్టీ క్లీన్ స్వీప్. 2024లో ఉమ్మడి కడప జిల్లాలో మూడు సీట్లు మాత్రమే గెలిచింది వైసీపీ.సొంత జిల్లాలో ఓటమి కంటే నేతలు తన వెంట నిలబడకపోవడం జగన్‌కు నచ్చడం లేదట. పవర్‌లో ఉన్నప్పుడు అన్నీ అనుభవించి అధికారం కోల్పోగానే జిల్లా నేతలు పార్టీని గాలికొదిలేశారని క్యాడర్ గగ్గోలు పెడుతోంది. నడిపించే నేతల కోసం నియోజకవర్గాల్లోని క్యాడర్ ఆశతో ఎదురుచూస్తున్నారట. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తోంది. అయినా వైసీపీ అలర్ట్ అవ్వట్లేదన్న ఆరోపణలు సొంత పార్టీలో బలంగా వినిపిస్తున్నాయి.ఈ మధ్యే కడప జిల్లా అధ్యక్షుడిగా నియమించబడ్డ జగన్ మేనమామ రవీంద్రరెడ్డి, వెంపల్లి సతీష్ రెడ్డి మీడియాలో హడావుడికే సరిపోతున్నారట. ఇక కాంట్రవర్సీ కామెంట్స్‌తో అప్పుడప్పుడు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లైమ్‌లైట్‌లో ఉండే ప్లాన్ చేస్తున్నారట. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నా జమ్మలమడుగు వైసీపీ ఇంచార్జ్ ఎవరో తెగకపోవడంతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారట. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తాను జగన్ దగ్గర ఎక్కువ కనిపిస్తూ సొంత పనులతో బిజీగా మారారని అంటున్నారు.మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వయోభారంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి కబ్జా ఆరోపణలు ఫేస్ చేస్తూ సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా యాక్టీవ్‌గా పని చేయాలనుకంటున్నా లోకల్ పాలిటిక్స్ ఆమెకు హెడెక్‌గా మారాయట. ఇక రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఇద్దరూ జగన్‌కు మంచి ఫ్రెండ్స్. ఈ ఇద్దరు నేతలు ఔట్ ఆఫ్ స్టేషన్ అన్నట్లుగానే ఉంటున్నారట. ఇక పులివెందుల వ్యవహారాలు ఎంపీ అవినాశ్, జగన్ కనుసన్నల్లోనే నడుస్తున్నాయి.ఒక్కో నేత తీరు ఒక్కో రకంగా ఉండటంతో జిల్లా క్యాడర్ అయోమయంలో పడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న టైమ్‌లో నేతలు మౌనంగా అధినేతకు భారంగా మారిందట. ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో మరోమారు ఫ్యాన్ పార్టీ పేలవమైనా ప్రదర్శన ఖాయమని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారట. జిల్లాలో పార్టీని కాపాడాలని నేరుగా జగన్‌ను కలుస్తున్నారట లోకల్ లీడర్లు. కాస్త టైమ్ ప్లీజ్ అని జగన్ కార్యకర్తలను ఓదార్చే పని పెట్టుకున్నట్టు టాక్. లోకల్ దంగల్ స్టార్ట్ అయ్యేలోగా ఫ్యాన్‌కు రిపేర్ చేస్తారా లేదా చూడాలి.

# కామ్ గా మారిన గీత...

**కాకినాడ :** వైసీపీ నేత వంగా గీత ఎందుకో యాక్టివ్ గా లేరు. ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన వంగా గీత ఇప్పుడు రాజకీయంగా కామ్ అయిపోయారు. గత ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అక్కడ పవన్ కల్యాణ్ బరిలో ఉండటంతో వంగా గీతను పిఠాపురం ప్రజలు ఆదరించలేదు. నాడు ముఖ్యమంత్రి హోదాలో జగన్ తాము అధికారంలోకి వస్తే వంగా గీతను ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా చేస్తానని హామీ ఇచ్చినా వర్క్ అవుట్ కాలేదు. 2024 ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత వంగా గీత పెద్దగా కనిపించడం లేదు. అప్పడప్పుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా పూర్తిస్థాయిలో యాక్టివ్ గా లేరన్నది వాస్తవం. 2019 ఎన్నికల్లో వంగా గీత కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఐదేళు బాగానే ఉన్నారు. అయితే ఆమెకు పార్లమెంటు కంటే శాసనసభలోకి ప్రవేశించాలన్న మక్కువే ఎక్కువ ఉంది. జగన్ కూడా పిఠాపురం నియోజకవర్గం కేటాయించడంతో పవన్ కల్యాణ్ తో హోరా హోరీ పోరాడారు. కానీ అవతల ఉన్నది పవన్ కల్యాణ్ కావడం, ఆయన అభిమానులు,సామాజికవర్గం ఓటర్లు పవన్ కు పక్కాగా ఓటేయడంతో వంగా గీత దారుణంగా ఓటమి పాలయ్యారు. ఇక పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని తన అడ్డాగా మార్చుకున్నారు. ఆయన వచ్చే ప్రతి ఎన్నికల్లోనూ పిఠాపురం నుంచి బరిలోకి దిగుతారు.. పవన్ కల్యాణ్ పై పోటీ చేసి గెలుపొందడం కష్టమేనని భావిస్తున్న వంగా గీత తనకు వేరే నియోజకవర్గాన్ని అప్పగిస్తే బాగుంటుందన్నఅభిప్రాయంలో ఉన్నట్లు కనపడుతుంది. ఇక్కడ మళ్లీ పవన్ పై పోటీ చేసినా గెలుపు అనేది చాలా వరకూ కష్టమే కావడంతో ఆమె మరొక నియోజకవర్గానికి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు. కానీ జగన్ నుంచి ఇప్పటి వరకూ దీనిపై క్లారిటీ రాకపోవడంతో వంగా గీత యాక్టివ్ గా లేరంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి తాను తప్పు చేశానా? అన్న అంతర్మధనంలో వంగా గీత ఉన్నట్లు తెలుస్తోంది. వంగా గీత పిఠాపురంలోనూ పెద్దగా యాక్టివ్ గా లేకపోవడానికి ఇదే ప్రధాన కారణమని చెబుతున్నారు.

## బాబా బోధనలు మంచి పనుల కోసం ప్రేరణ ఇస్తూనే ఉంటాయి

-మొదటిపేజీ తరువాయి

చూసి ఇంకా ఎక్కువ మంచి పని చేయడానికి ప్రేరణ పొందటానికే వచ్చానని నితిన్ గడ్కరి తెలిపారు. సరళతను ప్రధానంగా ప్రస్తావిస్తూ, తాను ఇంజనీరు కానీ సాంకేతిక నిపుణుడు కానీ కాదని, మంచి విద్య, సత్సంగతి, సత్ప్రవర్తన ఇవే ఒక మనిషిని ఉత్తముడిగా తీర్చిదిద్దే మహత్తర గుణాలు అని అన్నారు. జీవితంలో శాంతి ఎంతో ముఖ్యమని, శాంతి ఉన్నచోట సమస్యలు సహజంగానే పరిష్కారాలు పొందుతాయని చెప్పారు. మనకు అవసరమైన దానికంటే ఎక్కువదే భగవంతుడు ప్రసాదించాడని, వర్తమానంలో జీవిస్తే ఆనందం లభిస్తుందని, భవిష్యత్తుపై ఆందోళన పెంచుకుంటే అసాంతి పెరుగుతుందని గుర్తుచేశారు. ఒక ప్రముఖ వ్యక్తి మాటలను స్మరించుకుంటూ, “ఆకలితో ఉన్న వ్యక్తికి ఆధ్యాత్మికతను బోధించకండి. ముందుగా సేవ చేయండి,” అని చెప్పారు. మంచి ఆలోచనలు అన్నింటినీ మార్చగలవని, విజ్ఞానాన్ని సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా సంపదగా మార్చగలిగితేనే పేదరికాన్ని నిర్మూలించవచ్చని ఆయన వివరించారు.

## ఆపరేషన్ సంభవ్ సక్సెస్

-మొదటిపేజీ తరువాయి

ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు.

కాగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

**దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి మా వద్ద లేరు.. హైకోర్టుకు తెలిపిన పోలీసులు**

మావోయిస్టులు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుపర్చేలా పోలీసులను ఆదేశించాలంటూ దాఖలైన హెబియస్‌కార్పస్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. వారిద్దరూ తమ వద్ద లేరని పోలీసులు ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు. అరెస్టు చేసిన ఇతర మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినట్లు పేర్కొన్నారు.
దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ఆధారాలను కోర్టు ముందు ఉంచాలని పిటిషనర్లను హైకోర్టు ఆదేశించింది. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. ప్రెస్ స్టేట్‌మెంట్‌ను కోర్టు ముందు ఉంచుతామన్నారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

## మళ్లీ వానలు..

-మొదటిపేజీ తరువాయి

అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.
ఉపరితల ఆవర్తన ప్రభావంతో శనివారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది పశ్చిమ – వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఆ తదుపరి 48 గంటల్లో ఇది పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణిస్తూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు అవకాశం ఉందని చెప్పింది.
వరి కోతల నేపథ్యంలో ముందుగానే వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. అలాగే పండిన ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని వారికి స్పష్టం చేసింది. అత్యవసర సహాయం కోసం.. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 42 50101 సంప్రదించాలని రైతులకు విజ్ఞప్తి చేసింది. ఇక శుక్రవారం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.

## ఆరేళ్ల తర్వాత కోర్టు మెట్లెక్కిన జగన్..

-మొదటిపేజీ తరువాయి

కొనసాగించాలని కోర్టును కోరారు. అయితే, ఆయన అభ్యర్థనను కోర్టు తిరస్కరించి, విచారణకు తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే, జగన్ ఈరోజు న్యాయమూర్తి రఘురామ్ ముందు విచారణకు హాజరయ్యారు. జగన్ రాక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కోర్టు ప్రాంగణంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అక్రమాస్తుల కేసుకు సంబంధించి సీబీఐ మొత్తం 11 ఛార్జ్‌షీట్లు దాఖలు చేసింది. ఈ కేసుల్లో తమను తొలగించాలని కోరుతూ దాఖలైన సుమారు 130 డిశ్చార్జ్ పిటిషన్లు ఇంకా కోర్టులో పెండింగ్‌లోనే ఉన్నాయి. గతంలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు అధికారిక కార్యక్రమాల కారణంగా జగన్ కోర్టుకు హాజరుకాలేకపోయారు. అయితే, ఇప్పుడు ఆయన సాధారణ పౌరుడిగా, సాధారణ ఎమ్మెల్యేగా విచారణను ఎదుర్కోవాల్సి వస్తోంది. కోర్టు ఆదేశాల మేరకు ఆయన క్రమం తప్పకుండా విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తప్పదా

-మొదటిపేజీ తరువాయి

అని, ఉద్యోగులు ‘ఇంట్లో కూర్చొని జీతాలు తీసుకుంటున్నారు’ అని విమర్శించారు. “ప్రభుత్వం ఎప్పటికీ డబ్బు ఇస్తుందా? ఉద్యోగులు కష్టపడి పని చేసి లాభాలు తెచ్చి, ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేయాలి” అని అన్నారు. ఈ మాటలు ప్రైవేటీకరణకు ముందస్తు సంకేతమా అనే చర్చకు కారణమయ్యాయి.వైజాగ్ స్టీల్ ప్లాంట్ గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల్లో మునిగిపోయింది. 2024లో రూ.4,000 కోట్లు నష్టం వచ్చింది. కేంద్రం ఫిబ్రవరి 2025లో రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ప్రైవేటీకరణ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసి ఆపేసింది. కేంద్రం రఇచ్?చన ప్యాకేజీతో ప్లాంట్ బతికిందని ఇక ప్రైవేటీకరణ లే లేనట్లేనన్నారు. కానీ ఆ తర్వాత కూడా స్టీల్ ప్లాంట్ పరిస్థితి మెరుగుపడలేదు. ఉద్యోగులు పని చేయడం లేదన్న నివేదికలు ఉండటంతోనే చంద్రబాబు ఇలా వ్యాఖ్యానించారని చెబుతున్నారు. ఆ అనుమానాలను నిజం చేస్తూ.. ఉత్పత్తి ఆధారితంగా జీతాలు చెల్లిస్తామన్న ఉత్తర్వులు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం జారీ చేసింది. నవంబర్ జీతాలు ప్రొడక్షన్ టార్గెట్‌లకు లింక్ చేశారు. ఇది ఉద్యోగుల్లో భయాన్ని మరింత పెంచింది.చంద్రబాబు ప్లాంట్‌ను ప్రొఫెషనల్‌గా నడపాలని కోరుతున్నారు. ఉద్యోగులు కష్టపడాలని చెప్పడం మేనేజ్‌మెంట్ సంస్కరణలకు సంకేతం అనుకోవచ్చు. కేంద్ర ప్యాకేజీతో ప్రైవేటీకరణ ఆగిపోయింది కానీ.. ఎలా ఎప్పటికీ గాడిన పడకుండా.. నష్టాలు వస్తూంటే..ఎప్పటికప్పుడు నిధులు తెచ్చి పూడుస్తారని అర్థం కాదని చంద్రబాబు నేరుగా చెబుతున్నారు. ప్రైవేటు కంపెనీలు పెద్ద ఎత్తున లాభాలు సంపాదిస్తూంటే అన్ని వనరులు ఉండి కూడా ఎందుకు స్టీల్ ప్లాంట్ కు లాభాలు రావడం లేదని చంద్రబాబు ప్రశ్నిస్తున్నారు. అయితే చంద్రబాబు మాటల్ని విపక్షాలు, యూనియన్లు దీన్ని ‘ప్రైవేటీకరణకు మార్గం’గా చూస్తున్నాయి. ప్లాంట్‌కు క్యాప్టివ్ మైన్స్ లేకపోవడం వల్లే నష్టాలు వస్తున్నాయని వారంటున్నారు. వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ ఉద్యోగులను తొలగించాలనే ప్లాన్ కూడా చేస్తున్నారని ఉద్యోగ సంఘాలు అనుమానిస్తున్నాయి. ప్లాంట్ లాభాల్లోకి వస్తే మాత్రమే ప్రైవేటీకరణ ఆగుతుందన్నట్లుగా చంద్రబాబు మాటలు ఉన్నాయి. అదే పనిగా నష్టాలు వస్తూంటే.. కేంద్రం కూడా నిధులు ఇవ్వదు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ లక్షన్నర కోట్లతో ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వస్తోంది. ఆ కంపెనీ పూర్తి స్థాయి ప్రైవేటు కంపెనీ. ఆ కంపెనీ వస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ కు మరిన్ని సమస్యలు వస్తాయని భావిస్తున్నారు. ఆ కంపెనీ కోసం స్టీల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేస్తారన్న అనుమానాలు కొంత మంది లో వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సమయంలో ఉద్యోగులు కష్టపడి పని చేసి లాభాల్లోకి తీసుకు వస్తే.. అప్పుడు ఏమీ చేయలేరని అంటున్నారు. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవాలంటే అది ఉద్యోగుల్లో చేతుల్లోనే ఉందంటున్నారు.

# సంపాదకీయం

## అభివృద్ధి, సుపరిపాలనకు పట్టం

బీహార్ 18వ శాసనసభ 243 స్థానాలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రధాని మోడీ సారథ్యంలోని అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) అంచనాలకు మించి అఖండ విజయం సాధించడం సుపరిపాలనకు, అభివృద్ధికి అనుకూలంగా ప్రజలిచ్చిన తీర్పు. ప్రతిపక్ష మహాగట్‌బంధన్ నేతగా బరిలో నిలిచి హెూరాహెూరీగా తలపడి ఈసారైనా ముఖ్యమంత్రి కావాలని ఉధృతంగా ప్రచారం సాగించిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) యువనేత తేజస్వి యాదవ్ ఆశలు ఆడియాశలయ్యాయి. ఎన్‌డిఎను దీటుగా ఢీ కొట్టడానికి కుటుంబానికో ప్రభుత్వ ఉద్యోగం, ప్రతి మహిళ ఖాతాలో నెలనెలా రూ. 2500 నగదు జమ చేస్తామని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి గట్టి ప్రయత్నాలు చేస్తామని, పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యమిచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి యువత జీవితాలలో వెలుగులు నింపుతామని ఆశలు రేపినా అధికార కూటమి ముందు వెలవెలపోవలసి వచ్చింది. ఇందుకు భాగస్వామ్య పక్షాల పనితీరు ప్రధాన కారణమని భావిస్తున్నారు.ప్రాచీన జాతీయ పార్టీగా ఎన్నో ఏళ్లు ఈ దేశాన్ని, వివిధ రాష్ట్రాల్లో ఏకఛత్రాధిపత్యం నెరపిన కాంగ్రెస్ గంగా మైదాన రాష్ట్రాలు యుపి, బీహార్, పశ్చిమబెంగాల్‌లో మండల్ రాజకీయాల కారణంగా ప్రాభవం కోల్పోయి, సంస్థాగతంగా కోలుకోలేనంత శిధి ల స్థాయికి చేరడం, అయినా చేవలేకపోయినా అత్యధిక స్థానాలు తీసుకుని మహాపరాజయం చెందడం ఈ ఎన్నికలలో మరింత స్పష్టమైనది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలలో పోటీచేసి 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి సర్దుబాటులో 51, స్నేహపూర్వక పేరుతో మరో 10 మొత్తం 61 స్థానాలలో పోటీ చేసి కేవలం 6 సీట్లే గెలవడం గట్‌బంధన్‌కు శరాఘాతమైనది. గత ఎన్నికల్లో వామపక్షాలు 16 స్థానాలు గెలిచి (సిపిఐ ఎంఎల్ 12, సిపిఐ 2, సిపిఎం 2) కాంగ్రెస్ కంటే మెరుగ్గా ఫలితాలు సాధించినా ఈసారి సిపిఎంఎల్ కేవలం 2, సిపిఎం భిభూతిపూర్ ఒక్క స్థానాన్ని గెలవగా, సిపిఐ ఒక్క స్థానం లో కూడా విజయం సాధించలేకపోవడం విచారకరం. యాదవ, ముస్లిం బంధంతో 32% ఓట్లకుతోడు అత్యంత వెనుకబడిన (ఇబిసి) కులాల ఓట్లు రాబట్టే వ్యూహంలో భాగంగా నిషదులలో 2.6% ఉన్న మల్లా ఉపకులం ఓట్ల కోసం ముకేశ్ సహానికి ఉప ముఖ్యమంత్రి హామీతో వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి)తో జట్టు కట్టినా ఆ పార్టీ ఒక్క సీటూ గెలవలేకపోయింది.  సి.వి ముంబయిలో సినిమా సెట్ డిజైనర్‌గా పనిచేసే ముఖేష్ ఆరేడేళ్ల క్రితం బీహార్‌కు తిరిగి వచ్చి గత ఎన్నికల్లో ఎన్‌డిఎతో చేరి, డిప్యూటీ సిఎం పదవి హామీతో గట్‌బంధన్‌తో జట్టుకట్టినా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. గంగా తదితర నదీ పరీవాహక ప్రాంతాలలో పడవలు నడపటం, చేపలు పట్టడం వంటి వృత్తుల్లో ఉన్న కేవట్, మల్లా తదితర మత్స్యకారులు బీహార్ జనాభాలో 8 శాతం, ఇబిసిలలో గణనీయంగా ఉన్నా వారు ప్రధానంగా జెడి(యు), ఎన్‌డిఎ మద్దతుదారులు. ఇలా ప్రధాన భాగస్వామ్య పక్షాలు అధ్వాన ప్రభావం చూపడంతో 50 మంది యాదవులకు అసెంబ్లీ టికెట్లు ఇచ్చినా గట్‌బంధన్ మహా పరాజయాన్ని చవిచూడక తప్పలేదు. అయితే తేజస్వి నేతృత్వంలోని ఆర్‌జెడి గత ఎన్నికలలో 75 సీట్లు గెలిచి పెద్ద పార్టీగా నిలిచింది. ఈసారి 143 స్థానాలకు పోటీ చేసి కేవలం 25 సీట్లే గెలిచి, 50 సీట్ల కోల్పోయినా తన 23 శాతం ఓటు బ్యాంకును నిలబెట్టుకోగలగడం ఆ పార్టీకి కొంత ఊరట. బీహార్ వ్యవసాయ ప్రధాన నిరుపేద రాష్ట్రం. పట్టణ జనాభా కేవలం 11 శాతం. జీవాలు, పాడి పశువులు, మత్స్య పరిశ్రమపై ఆధారపడి మూడోవంతు రాష్ట్ర ప్రజలు మనుగడ సాగిస్తున్నారు. గట్‌బంధన్ గెలిస్తే 1990 నుండి -95 వరకు సాగిన లాలూ, రబ్రీదేవిల ఆటవిక పాలన మళ్లీ వస్తుందని ప్రధాని మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజనాథ్‌సింగ్, ఆరోగ్య మంత్రి నడ్డా, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభృత ఎన్‌డిఎ నాయకులు చేసిన భారీ ప్రచారం ఇబిసి కులాలు, మహా దళితులను భీతావహులను చేసింది. అదీగాక గత పదేళ్లకాలంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మహిళలు, నిరుపేదలకు అందాయి. పల్లె రోడ్లతోబాటు జాతీయ, రాష్ట్ర రహదార్లను అభివృద్ధి చేసి రాకపోకలను సుగమం చేయడాన్ని ప్రజలు హర్షించారు. 1000 కి.మీగా ఉన్న గ్రామీణ రోడ్లను 1,16,880 కి.మీకు విస్తరించారు. గత 12 ఏళ్లలో పల్లెల్లో వివిధ గృహనిర్మాణ పథకాల కింద పేదలకు 59 లక్షల ఇళ్లను నిర్మించారు. గతంలో నీళ్లు, విద్యుత్, రోడ్ల వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రజలు ఎన్నో ఆందోళనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2019లో జలజీవన్ మిషన్ ప్రారంభించింది. గతంలో కేవలం 2 శాతం ఇళ్లకు మాత్రమే రక్షిత మంచినీటి సరఫరా ఉండేది. గత ఆరేళ్లలో నితీశ్ ప్రభుత్వం 95.7 శాతం ఇళ్ళకు మంచినీటి సౌకర్యాలు కల్పించింది. అఖిలభారత స్థాయిలో రక్షిత నీటి సరఫరా 81.3%. జాతీయ సగటు కంటే తక్కువే అయినా బీహార్‌లో తలసరి విద్యుత్ వినియోగం గత 12 ఏళ్లలో 134 నుండి 363 యూనిట్లకు పెరిగి, 3 రెట్లు పెరిగింది. ఈ అభివృద్ధి కార్యక్రమాలేగాక మహిళా సాధికారతను పెంపొందించడం కోసం నితీశ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా, పట్టుదలగా కృషి చేస్తూనే ఉంది. 2006 లోనే పంచాయతీలలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వ్ చేసిన మొదటి రాష్ట్రం బీహార్. ఆ తర్వాత ఆ రిజర్వేషన్లను పురపాలక సంఘాలకు విస్తరింపజేశారు. బాలికల విద్యను ప్రోత్సహించడానికి నితీశ్ ప్రభుత్వం 2006లో బాలికలకు సైకిళ్లు కొనుగోలుకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు ఇచ్చింది. అదీగాక హైస్కూలు నుండి డిగ్రీ వరకు వివిధ స్థాయిలలో బాలికలకు లక్ష వరకు ప్రత్యేక స్కాలర్ షిప్‌లు ఇస్తూ వచ్చారు. ఇందువల్ల విద్యాభ్యాసం కొనసాగించే బాలికల సంఖ్య 67 శాతానికి పెరిగిందని గణాంకాలు ఘోషిస్తున్నాయి. సోషలిస్టు అయిన నితీశ్ 1973లో స్వర్గీయ మంజు కుమారిని వివాహమాడినపుడు వరకట్నం వద్దని విలువలు పాటించారు. గత ఎన్నికలలో ఒంటరిగా బరిలోకి దిగి జెడి(యు)పై పోటీ పెట్టి ఆ పార్టీ విజయావకాశాలు దెబ్బతీసిన చిరాగ్ పాశ్వాన్ లోక్‌జనశక్తి పార్టీ ఈసారి ఎన్‌డిఎ భాగస్వామిగా 29 స్థానాలకు పోటీ చేసి, 19 గెలిచి బీహార్‌లో 4వ పెద్ద పార్టీగా నిలిచింది. ఎల్‌జెపి, మహా దళిత నేత జితన్ రామ్ మాంజి భాగస్వాములుగా ఉన్నందున గత ఎన్నికల్లో 37% ఉన్న ఎన్‌డిఎ ఓట్లు 10 శాతం అంటే 47 శాతానికి పెరిగాయి. 2010 ఎన్నికలలో ఆర్‌జెడికి 22 స్థానాలు, ఎన్‌డిఎకు 206 స్థానాలు వచ్చాయి. 2020 ఎన్నికలలో 43 స్థానాలకే పరిమితమైన నితీశ్ జెడి(యు) ఈసారి రెట్టింపు (85) స్థానాలు గెలవడమేగాక, తన సుపరిపాలనతో మహిళలు, మహా దళితులు, అత్యంత వెనుకబడిన కులాలను బాగా ఆకట్టుకుని వాళ్ళు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొని ఎన్‌డిఎ 67% పైగా ఓట్లు సాధించడంలో ప్రశంసనీయ పాత్ర పోషించారు. అందుకే జెడి(యు) ఈసారి 5% ఓట్లు పెరిగి, ఓట్లు 23 శాతానికి పెరగడం గమనార్హం. నితీశ్ ఎక్కడా కులమత ఘర్షణలు జరగకుండా పాలనలో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టారు. మైనారిటీలకు రక్షణ కల్పించారు. నితీశ్ ప్రాబల్యాన్ని తగ్గించడానికి బిజెపి కుతంత్రాలు పన్ని చిరాగ్‌ను ఎగదోసినా, పెద్ద పార్టీగా బిజెపికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అప్పుడప్పుడు కొందరు కమల నేతలు సన్నాయి నొక్కులు నొక్కినా అందుకు సాహసించలేకపోయారు. నితీశ్ హిందూత్వ ఎజెండాను దూరం పెట్టారు. ప్రధాని మోడీ, తదితర కమల నేతలు వాస్తవాన్ని గుర్తించి ప్రాప్తకాలజ్ఞతతో నితీశ్ నే పదోసారి సిఎంగా అంగీకరించారు. బిజెపికి 2020లో 19.46% ఓట్లు రాగా, ఈసారి స్వల్పంగా 20.08 శాతానికి పెరిగాయి. 89 స్థానాలు గెలిచి పెద్ద పార్టీగా ఉన్నా పెరిగిన ఓట్లు కొంచమే. జెడి(యు), బిజెపి చెరి 101 స్థానాలకే పోటీ చేసినా గరిష్ట ఫలితాలు సాధించి రెట్టింపు ఉత్సాహంతో మళ్లీ అధికారం చేపడుతున్నాయి. గత 20 ఏళ్లుగా మహిళా సాధికారతను సాకారం చేయడానికి, అన్నార్తులై ఎలుకలు వేటాడి ఆకలి తీర్చుకునే ముసాహిర్‌ల వంటి మహా దళితులు, అత్యంత వెనుకబడిన కులాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన నితీశ్‌కు కృతజ్ఞత తెలియజేయడానికే ఆ వర్గాలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొని అభివృద్ధి, సుపరిపాలనకే మద్దతు పలికాయి. ఇప్పటికీ బీహార్ జనాభాలో మూడోవంతు దుర్భర దారిద్ర్యంలో ఉండటం, ఏటా ఉపాధి కోసం 25 లక్షల మంది వలసలు వెళుతూ ఉండటం, పల్లెలు జనాలతో కిక్కిరిసి ఉండటం, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి ఆదాయాలు పెంచడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలే. 13.4 కోట్ల బీహార్ జనాభాలో కోటి మంది వలస వెళ్ళారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే బీహార్ వంటి వెనుకబడిన రాష్ట్రాలు అభివృద్ధి చెందడం ఎంతో అవసరం. డబుల్ ఇంజిన్ సర్కార్‌లు అందుకు ఎంతో శ్రమించవలసి ఉంది.

# మానవ జీవన విధానంపై టెలివిజన్ పాత్ర



1996 నవంబర్ 21,  22 తేదీలలో ఐక్యరాజ్య సమితి మొదటి ప్రపంచ టెలివిజన్ ఫోరమ్‌ను నిర్వహించింది, దీనిలో ప్రముఖ మీడియా ప్రముఖులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో సమావేశమై నేటి మారుతున్న ప్రపంచంలో టెలివిజన్ గురించి పెరుగుతున్న ప్రాముఖ్యతను చర్చించారు. అందుకే నవంబర్ 21ని ప్రపంచ టెలివిజన్ దినోత్సవంగా ప్రకటించాలని మహాసభ నిర్ణయించింది. అప్పటి నుండి నవంబర్ 21 న ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. టీవీ అద్భుతమైన ఆవిష్కరణలలో ఒకటి. మానవ జీవన విధానంపై ప్రభావాన్ని సృష్టించిన ఏకైక ఎలక్ట్రానిక్ మీడియా ఇది. టెలివిజన్"' (దూర దర్శన్) అనునది సుదూర ప్రాంతాలకు ఒక మాధ్యమం ద్వారా చలన చిత్రాలను, ధ్వనిని ఒకేసారి గ్రహించగలిగే సాధనం. దీనిద్వారా దృశ్య, ధ్వని సమాచారాన్ని ఒకేసారి గ్రహించవచ్చు. ఇది నలుపు-తెలుపు, రంగుల్లో చిత్రాలను చూపించే సాధనం. టెలివిజన్ అనే పదమునకు మూలం లాటిన్, గ్రీకు పదాలు. "దూర దృష్టి" అనే అర్థం వచ్చే గ్రీకు పదం. టెలి అనగా దూరం, లాటిన్ పదం విజియో అనగా దృష్టి అని అర్థము. విద్యుత్ సహాయంతో వార్తల్ని పంపే టెలిగ్రాఫ్ కనుక్కోబడిన రోజుల్లోనే బొమ్మల్ని కూడా ఇలా పంపడానికి వీలవుతుందా అని అలెగ్జాండర్ బెయిన్ అనే స్కాట్‌లాండ్ మనో వైజ్ఞానిక శాస్త్రజ్ఞుడు ప్రయత్నిం చాడు. దీనికోసం 1842 లో ఇతడు రూపొందించిన చిన్ని యంత్రాన్ని బేక్‌వెన్ అయిదేళ్ళ తరువాత మెరుగు పరచాడు. ఈ యంత్రంలో ప్రసారిణి, రిసీవర్ అనే రెండు స్థూపాలుంటాయి. దాదాపు అర్థ శతాబ్దం తరువాత ఆర్థర్ కార్న్ అనే జర్మన్ భౌతిక శాస్త్రజ్ఞుడు ఈ పద్ధతిని మెరుగు పరిచాడు. ప్రసారిణిలో సూదికి బదులు ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ని ఉపయోగించాడు. ప్రసారం చేయాల్సిన బొమ్మ వివిధ భాగలపై క్రమంగా కాంతిని పడనించాడు. ఇలా చేయడాన్ని "స్కానింగ్" అంటారు. వివిధ భాగాల కాంతి తీవ్రతలకు అనుగుణంగా విద్యుత్ ప్రవాహంలో మార్పులు సంభవిస్తాయి. ఈ విద్యుత్తును రిసీవర్కి పంపిస్తారు. మారుతున్న విద్యుత్ కి అనుగుణంగా ఇక్కడ ఓ చిన్న దీపం వెలుగుతూ, దాని కాంతి తీవ్రతలో హెచ్చు తక్కువలు ఏర్పడతాయి. తిరుగుతున్న స్థూపం చుట్టూ అతికించ బడిన ఫొటోగ్రాఫీ కాగితంపై ఈ కాంతి పడినప్పుడు ప్రసారిణిలో వుండే బొమ్మ లాంటి ప్రతిబింబం నిర్మించ బడుతుంది.ఇలాంటి పద్ధతి ఇప్పుడు కూడా వినియోగిస్తున్నారు. పోలీసు శాఖకీ, వార్తాపత్రికలకీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది. వార్తలకు సంబధించిన ఫోటోలను వివిధ నగరాల నుండి వెలువడే పత్రికల్లో ఏక కాలంలో ముద్రించటానికి ఈ పద్ధతి బాగా ఉపకరిస్తుంది. అమెరికా లోని కొన్ని పత్రికా సంస్థలు ఈ పద్ధతి ద్వారా మొత్తం వార్తా పత్రికలనే పేజీల వారీగా ప్రసారం చేయటం 1950 నుంచి వాడుకలో ఉంది. స్కానింగ్ విధానము దిశలో మొదటి ప్రయోగం 1883 లోనేజరిగింది. బెర్లిన్ విశ్వవిద్యాలయం లోని పోల్ నివ్ కో అనే విద్యార్థి కాస్త మొరటుగా ఉండే స్కానింగ్ సాధనాన్ని నిర్మించాడు. ముఖ్యంగా రెండు ఆవిష్కణలు అతని ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేశాయి. మొదటికి టెలిఫోన్. సెలేనియం అనే లోహంపై సూర్యకాంతి పడి నప్పుడు దానిగుండా విద్యుచ్ఛక్తి మరింత సులువుగా ప్రవహిస్తుందనే విషయాన్ని కనుక్కోవడం రెండోది. దీని ఆధారంగానే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ నిర్మించబడినది. సెలేనియం పై పడే కాంతి తీవ్రతలలో తేడాలను బట్టి విద్యుత్ ప్రవాహం మారుతుంది. గనుక ఒక దృశ్యాన్ని ఈ సిద్ధాంతం ఆధారంగా ప్రసారం చేయాలని నివ్ కో ప్రయత్నించాడు. దృశ్యాన్ని చిన్నచిన్న భాగాలుగా చేసి, వాటిని ఓ క్రమ పద్ధతిలో వేగంగా స్కాన్ చేయాలి. వాటి కాంతి తీవ్రతల తేడాను బట్టి ప్రవహించె విద్యుత్ పరిమాణంలో మార్పులు ఏర్పడతాయి. రిసీవర్ లో ఈ విద్యుత్తుని మళ్ళీ కాంతిగా మారిస్తే, తెరపై తొలిదృశ్యాన్ని నిర్మించవచ్చు. ఈ సిద్ధాంతం ఆధారంగా నిప్కో నిర్మించిన పరికరానికి విద్యుత్ దూరదర్శిని అని పేరు పెట్టారు. క్రూక్స్ అనే శాస్త్రజ్ఞుడు నిర్మించిన కాథోడ్ కిరణ నాళాన్ని స్ట్రాన్?బర్గ్ విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ బ్రాన్ మెరుగుపరిచాడు. కిరణ నాళంలో ఒక వైపున వుండే తెరని కొన్ని రసాయనిక పదార్థాలతో పూస్తే దానిపై ఎలక్ట్రాన్ లు పడినపుడు కాంతివంతమైన చుక్కలు ఏర్పడతాయని బ్రాన్ కనుగొన్నాడు. బ్రాన్ నాళం అనబడే ఈ పరికరం 1897 లో తయారైంది. ఈ సూత్రం ఆధారంగానే జూలియన్ ఎల్?స్టర్, హాన్స్ గైటర్ అనే ఇద్దరు జర్మన్ శాస్త్రజ్ఞులు సెలేనియం కంటే అతి వేగంగా, సమర్థవంతంగా పనిచేసే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ని నిర్మించారు. స్కాట్లండ్ కు చెందిన ఓ క్రైస్తవ మతాధికారి కొడుకు జాన్ లోగీ బెయిర్డ్ కొన్ని ఆకారాల్ని సుమారు మూడు మీటర్ల దూరందాకా ప్రసారం చేయడంలో  కృతకృత్యుల య్యాడు. తరువాతి పరిశోధనల ఫలితంగా 1925 అక్టోబరు 2 వ తేదీన ఓ కంపెనీలో పనిచేసే అబ్బాయి ముఖాన్ని ప్రసారంచేయగా, ఈ చిత్రాన్ని పక్క గదిలోని రిసీవర్లో చూడటం జరిగింది. కొన్ని నెలల తర్వాత, అతడు తన పరికరాన్ని వైజ్ఞానిక సంఘ సభ్యులకూ, పత్రికా విలేఖరులకూ ప్రదర్శించాడు. అనేక విఘ్నాలు ఏర్పడినా పార్లమెంట్ వత్తిడి మూలంగా 1929 లో బి.బి.సి ప్రయోగాత్మకంగా టెలివిజన్ కార్యక్రమాల్ని ప్రసారం చేయటం మొదలుపెట్టింది. టెలివిజన్ ప్రసారాల్ని క్రమంగా ప్రసారం చేయడం లండన్ లో 1936 నవంబర్ 2 వ తేదీన ప్రారంభమైనది. ఒక వారం ప్రసారం బెయిర్డ్ పద్ధతిలో జరిగితే మరుసటి వారం జ్యోరికిన్ పద్ధతిలో జరిగుతుండేవి. రెండు పద్ధతుల్ని మార్చి మార్చి వాడాక జ్యోరికిన్ పద్ధతినే తుదకు ఎన్నుకున్నారు. ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాలో టెలివిజన్ కు అంకురార్పణ జరిగింది. యుద్ధం ముగిసిన తరువాత టెలివిజన్ రిసీవర్ ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1960 నాటికి దేశంలో మూడింట రెండు వంతుల జనాభా టెలివిజన్ కార్యక్రమాల్ని తిలకించ టానికి వీలైంది. విన్న విషయాల కంటే కళ్లకు కట్టినట్టు చూసిన కార్యక్రమాల ప్రభావం మూలాన రేడియో తెరమరుగై,  టెలివిజన్ విశ్వరూపం ధరించి ప్రపంచ మంతటా వ్యాపించటం మొదలైంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో ఇది కీలక సాధనం. సాంకేతిక ప్రగతి ఊహించలేని స్థాయికి ఎదిగింది. చేయిలో ఉంచుకోవటానికి వీలైన పరిమాణంలో టెలివిజన్ సెట్ ని 1952 లో తయారు చేశారు.మొదట నలుపు తెలుపు దూరదర్శినిలు మాత్రమే వచ్చాయి. కొంతకాలానికి రంగుల దూరదర్శిని  వాడకంలోకి వచ్చింది. భారత్‌లో టీవీ ప్రసారాలను 1972 లో  ఢిల్లీ లో చిన్నగా భూస్థిత నెట్ వర్క్ ను ప్రస్తుతం దూదదర్శన్ ప్రారంబించి, 1984 నాటికల్లా కలర్ ప్రసారాలను ప్రవేశ పెట్టారు. రామాయణం, మహాభారత్, భారత్ ఏక్ ఖోజ్, రజని  వంటి గొప్ప సీరియళ్లను చూపారు. 1990 తరువాత అంతర్ జాతీయ చానల్స్ ఉపగ్రహ ప్రసారాలు ప్రారంబించినా1995 లో ప్రాంతీయ చానల్స్ రాకతో కేబుల్ టీ.వి వ్యవస్థ ప్రారంభమైయింది.

# శాస్త్ర పరిశోధనలో మేటి సివిరామన్

విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వవినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన మహాజ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహెూన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తిల్లో సర్ సీవీ రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాస్కై కలకత్తా ప్రభుత్వ ఆర్థిక శాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే... పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్ లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డ పైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. "నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడ్కెనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్పటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమ్మైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ ధైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలిరంగు కాంతి బహిర్గత మవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం.వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు. రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింప జేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులప్కై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమ్కైనదని ప్రపంచ



శాస్త్రజ్ఞులంతా రామన్‌ను అభినందించారు. అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్ కు ఎన్నో గౌరవ డాక్టరేట్లు లభించాయి. 1924 లో ఇంగ్లండ్ "రాయల్ సొసైటీ" సభ్యుడయ్యాడు. 1928 లో రామన్ కు "సర్" బిరుదు దక్కింది. 1947 లో ప్రతిష్టాత్మకమ్కైన "ఫ్రాంక్లిన్ మెడల్" లభించింది. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి స్కెన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాధ్ ఠాగూర్ అనంతరం సైన్స్ రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్స్ లో, పారిశ్రామిక రంగం లోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణ పై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డ్కెరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించారు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూ రులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్స్ అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.

# సహకార సంఘాల సభ్యుల మధ్య మంచి అవగాహన ఉన్నప్పుడే సహకార సంఘాల ద్వారా ప్రజలకు అనుకున్న స్థాయిలో సేవలు అందించవచ్చు







అని జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా అభిప్రాయపడ్డారు.

**నవంబర్ 20 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు-2025 ముగింపు సందర్భంగా సహకార శాఖ ఆధ్వర్యంలో తిక్కన ప్రాంగణంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ సహకార సంఘాలు వారి సభ్యుల మధ్య సరి అయినా అవగాహనతో సేవా దృక్పథం తో పాటు ఆ ప్రాంత సమస్య గుర్తించి దాని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అప్పుడే సొసైటీలు బలోపేతం అవుతాయని ఆయన అన్నారు. సహకార సంఘాలలో వ్యక్తిగత అభిప్రాయాలకు తావు ఇవ్వకుండా అందరూ సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలన్నారు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక సమస్య ఉంటుందని ప్రాంతాలను బట్టి సహకార సంఘాలు సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజలకు మేలు చేయాలన్నారు. సహకార సంఘాలకు సంబంధించి ప్రతి ఆరు నెలలకు గాని మూడు నెలలకు గాని సమావేశం ఏర్పాటు చేసుకోవడంతో పాటు వచ్చిన ఆదాయాన్ని సభ్యులందరికీ సమపాళ్లలో పంచవలసిన అవసరం ఉందన్నారు. చేసే పని ఏదైనా నాణ్యతగా ఉండాలని ఆయన అన్నారు! సహకార సంఘాల పరిధిలో పనిచేసే రైతులందరూ ఒక ఉపయోగపడే కారణంతో పనిచేయాలన్నారు. అప్పుడే సహకార సంఘాలు మూమెంట్ ముందుకు వెళుతుందని అభిప్రాయపడ్డారు. గ్రూపులు ఏర్పడేటప్పుడు మొదటినుంచి సరైన పునాదితో ఏర్పడాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామానికి ప్రతి మనిషికి అభిప్రాయాలలో పనులలో వ్యత్యాసం ఉంటుంద వాటిని గుర్తించి సేవలు చేయాలని ఆయన అన్నారు. సహకార సంఘాలలో చైతన్యం స్వాతంత్రం వచ్చిన తర్వాత బలపడిందని దానికి ముందు విదేశీ పరిపాలనలో 200 సంవత్సరాల గడిచిపోయాయని ఆయన అన్నారు జిల్లా కో-ఆపరేటివ్ అధికారి గురప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నవంబర్ 14 నుంచి 20 వరకు ఆకార వారోత్సవ నిర్వహించడం జరిగిందన్నారు. ఐక్యరాజ్యసమితి సూచనలు మేరకు 2025 సంవత్సరాన్ని సహకార సంవత్సరంగా గుర్తించడం జరిగిందన్నారు. ఒక వ్యక్తి గౌరవప్రదమైన జీవనాన్ని గడపాలంటే సహకార సంఘాల కృషి ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఎరువులు పంపిణీలో సహకార సంఘాలు కృషి చేశాయని తెలిపారు. దేశం మొత్తం మీద 8.50 లక్షల సహకార సంఘాలు ఉన్నాయన్నారు. కేరళ రాష్ట్రం పేదరిక రహిత రాష్ట్రంగా గుర్తించడానికి కారణం సహకార సంఘాలు అనిబ్ఆయన తెలిపారు. రాజ్యసమితి 2012లో ఒకసారి అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించడం జరిగిందన్నారు. డిసిసిబిలు, పీఏసీలు, సహకార సంఘ సొసైటీలు సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా, అత్యుత్తమ సేవలు అందించిన సహకార సంఘాలు, సహకార శాఖ సిబ్బందికి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈఓ లు, డివిజనల్ అధికారులు, సహకార సంఘాల ప్రెసిడెంట్లు తదితరులు హాజరయ్యారు.

# గురుకుల పాఠశాల లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు.








**అనంతపురం నవంబర్ 20 (ప్రజాజ్యోతి ప్రతినిధి ).** అనంతపురము రూరల్ మండలం లో కురుగుంట గ్రామంలో ఉన్న బీఆర్ అంబేద్కర్ గురుకులం లో (బాలికల)బిఆర్ అంబేద్కర్ గురుకులం ల( బాలికల జూనియర్ కళాశాల) రెండు విద్యా సంస్థలు లో రెండు ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ రెండు ఆర్వో వాటర్ ప్లాంట్లు లను ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ శ్రీ జే ప్రతాప రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురము జిల్లా లో అన్ని మండలాలో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం చేస్తున్నాం ఈ కార్యక్రమము లో ముత్తూట్ ఫైనాన్స్ సి ఎస్ ఆర్ మేనేజర్ శ్రీ వై లక్ష్మి నారాయణ గారు గురుకులం ప్రిన్సిపాల్స్ శ్రీమతి .సునీత ,శ్రీమతి విజయలక్ష్మి మరియు స్కూల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# -ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మానవత్వం.

-దాతృత్వం చాటుకున్న విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు.

-గుండెకు రంధ్రంతో బాధపడుతున్న బాలుడికి 3 లక్షల రూపాయలు అందజేత.





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** దాతృత్వం ఉంటే మన దగ్గర లేకపోయినా ఎదుటి వారి ద్వారా కూడా సహాయపడవచ్చని జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అత్తిలి వీరబ్రహ్మం,కిర్లంపూడి మండలం విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు గానుగుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు నిరూపించారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన 7 సంవత్సరాల నెల్లిపూడి కార్తీక్ కు గుండెకు రంధ్రం పడి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆపరేషన్ కు 7 లక్షల రూపాయలు అవసరం కాగా, నాలుగు లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరయ్యాయి. మరో మూడు లక్షలు రూపాయలు దాతల సహాయం కోసం బాలుడు తల్లి సోషల్ మీడియా ద్వారా తెలియజేయడంతో విషయం తెలుసుకున్న కిర్లంపూడిమండలం విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం, జిల్లా సంఘం నాయకులు సోషల్ మీడియా ద్వారా విషయాన్ని విస్తృతపరిచారు.దీంతో విషయం తెలుసుకున్న హైదరాబాదుకు చెందిన విశ్వంలోవిలీనం ట్రస్ట్ అధినేత బ్రహ్మశ్రీ పెంటా శ్రీనివాస ఆచార్యులు కాకినాడ నగరానికి చెందిన బంగారు పనివారల సంఘం తరపున అరటకట్ల రామ్మోహన్ రావు, కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం, కిర్లంపూడి మండలం విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం, జగపతినగరం గద్వాల్ యూత్,సభ్యులు కిర్లంపూడి కామాక్షి జూయలర్స్ అధినేత, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తల వీరప్రసాద్, బ్రహ్మంగారి ఆలయ కమిటీ సభ్యులు కొత్తల శ్రీను, మరో దాత మండా శ్రీరామ్ ద్వారా సేకరించిన మొత్తం 3 లక్షల రూపాయలను బాధిత బాలుడు కార్తీక్ తల్లి నెల్లిపూడి శివగనిదుర్గకు బుధవారం కిర్లంపూడి విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కిర్లంపూడి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బాధితుని తల్లి శివగనిదుర్గ మాట్లాడుతూ నా బాబు ఆపరేషన్ కోసం సొంత బిడ్డలా ఆదరించి 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మండల కమిటీ నాయకులు గానుగుల శ్రీనివాసరావు, కొత్తల వీరప్రసాద్ మాట్లాడుతూ మన సంఘ బిడ్డకు ఆపద వచ్చిందని తెలియజేయగానే మన సంఘ శ్రేయోభిలాషులు స్పందించి ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అత్తిలి వీరబ్రహ్మం కార్యదర్శి కొమ్మోజు సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ముదపాక రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదగాడు నరసింహమూర్తి, పలువురు రాష్ట్ర,జిల్లా నాయకులతోపాటు మండల కమిటీ కార్యదర్శి పెదగాడి లోవరాజు దివిలి అచ్చారావు, కొత్తల శ్రీను,లక్కోజు విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధి, ప్రజల్లో చైతన్యం, విజ్ఞానం విస్తరణ వంటి అంశాలపై పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు

దాక్టర్ రాఘవేంద్ర



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 20** గ్రంథాలయాలు ఉన్నత శిఖరాలు సాధించడానికి ఆధారంగా నిలిచాయని, గాడిచర్ల హరిసరుత్తమ రావు గారి కృషి వలననే ఈరోజు మనం గ్రంథాలయ సౌకర్యాలను పొందుతున్నామన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా చిన్న వయస్సులోనే ఆయన స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, గ్రంథాలయాల అభివృద్ధికి అపారమైన సేవలు అందించారని ఆయన గుర్తుచేశారు. . రామానుజన్ రెడ్డి గారు మాట్లాడుతూ, గ్రంథాలయాల్లో మనకు తెలియని ఎన్నో విషయాలు దాగి ఉన్నాయని, అవి దేవాలయాల వంటివి అని పేర్కొన్నారు. ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు రెడ్డన్న గారు మాట్లాడుతూ, గ్రంథాలయాలు ప్రజలను విజ్ఞానవంతులను చేయడంలో కీలక పాత్ర పోషించాయని, చైతన్యవంతులుగా తీర్చిదిద్దడంలో గ్రంథాలయాల ఉద్యమం అపారమైన ప్రభావం చూపిందని పేర్కొన్నారు. గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ గారి సిద్ధాంతాలు ఈ ఉద్యమానికి బలమైన పునాది వేశాయని అన్నారు. హెల్త్ సూపర్వ

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపిక.........




**చాగలమర్రి , నవంబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలచెరువు గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు జేవీ సుబ్బరాయుడు తెలియజేశారు. ఈ విద్యార్థులు బేస్బాల్ మరియు సాఫ్ట్ బాల్ క్రీడాంశం నందు అండర్ 14 అండర్ 17 బాలబాలికల విభాగంలో ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక పోటీలు నంద్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ పీజీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించడం జరిగింది. అందులో ప్రతిభ కనబరిచి సాఫ్ట్ బాల్ క్రీడలో పదవ తరగతి వెంకటరమణ అండర్ 17 మరియు 8వ తరగతి చదువుతున్న వెంకట శ్రావణి స్టాండ్ బై వన్ కింద అండర్ 14 బాలికల విభాగంలో డి పల్లవి ఎనిమిదో తరగతి. బేస్బాల్ క్రీడాంశం నందు అండర్ 17 బాలుర విభాగంలో పదవ తరగతి భరత్ బాలికల విభాగంలో 9వ తరగతి అనుమోషిత మరియు శివపుష్పలత అండర్ 14 బాలుర విభాగంలో 8వ తరగతి రామ్ చరణ్ మరియు బాలికల విభాగంలో డి.పల్లవి స్టాండ్ బై కింద పి.శ్రీ దాక్షాయని ఎంపికయ్యారని పిడి దాదా పీర్ తెలిపారు. ఈ విద్యార్థులు సాఫ్ట్ బాల్ అండర్ 17 పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం అండర్ 14 వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల అలాగే బేస్ బాల్ అండర్ 17 పోటీలు నంద్యాల జిల్లా అహోబిలం అండర్ 14 బేస్ బాల్ పోటీలు చిత్తూరు జిల్లా పలమనేరు నందు జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు తరపున పాల్గొంటున్నారు. విద్యార్థుల యొక్క అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, షాకీర్, లింగమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, శుభానంద్ రెడ్డి, సుబ్బలక్ష్మమ్మ, వెంకటేశ్వరి పాల్గొని అభినందించారు.

## అడిగిన సమాచారానికి కాలయాపన



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 20** :అవినీతి అక్రమాలను ఎండగట్టుటకు అందుకు సహకరిస్తున్న వారి భరతం పట్టడానికి సమాచార హక్కు చట్టం ఉంది.ఈ చట్టం ద్వారా ఎటువంటి సమాచారం అయిన అధికారుల నుంచి పొందే వెసులుబాటు బాటు కల్పించారు.దేశ భద్రత విషయాలు తప్ప మరేదైనా సమాచారం కొరవచ్చు.కోరిన సమాచారాన్ని 30 రోజుల్లో ఇచ్చే విధంగా చట్టంలో కల్పించారు.అప్పటికి ఇవ్వకపోతే పై అధికారికి అప్పీలు చేసుకునే విధంగా మరియు ఆపై కమిషనర్ వరకు సమస్యను తీసుకువెళ్లే వేసులుబాటు సమాచార హక్కు చట్టంలో పొందుపర్చారు.కానీ దీన్ని కూడా కొందరు అధికారులు సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తూ సమయం వృధా చేస్తున్నారు.కోరిన సమాచారం సంబంధిత అధికారి వద్ద ఉన్నా సరే,30 రోజుల కాలాన్ని ఆసరాగా చేసుకుని కాలయాపన చేసేవారు అందరూ కాకపోయినా కొందరు ఉన్నారని సందేహం లేకపోలేదు.కుక్కునూరు మండలంలోని ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి ఓ ప్రజా ప్రతినిధి పర్యటనకు అయిన ఖర్చు వివరాలు కోరాడు.ఆ పర్యటనకు అయిన ఖర్చులు బిల్లు రూపంలో అధికారులు ఏనాడో డ్రా చేసుకున్నారు.ఖర్చు వివరాలు పెడితేనే బిల్లు మంజూరు అవుతుంది.అవే బిల్లులు అడిగి మూడు నెలల పైగా అవుతుంది.విషయం కాస్త కమిషనర్ వద్ద కూడా ఫైల్ అయినట్టు సమాచారం. ఇంతవరకు ఎటువంటి సమాచారం లేదు.ఇదిలా ఉండగా,దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అన్ని అంశాలు ఇస్తున్నామా లేదా అనే విషయంలో కూడా కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ,ఇచ్చే సమాచారం సరైనదా కాదా అనే పరిజ్ఞానం కూడా లేకుండా ఇవ్వటం ఆశ్చర్యానికి కలిగిస్తుంది.కుక్కునూరు మండలంలో అక్రమాలు వెలుగు తీస్తే దాన్ని కప్పి పుచ్చి సక్రమంగా చేస్తున్నాం అని చూపుతూ పై అధికారులను కుడా మ్యానేజ్ చేయటం ఇక్కడ కొందరు అధికారుల స్పెషాలిటీ.కానీ ఏనాటికైనా చట్టం ద్వారా పనిస్మెంట్ ఉంటుందనేది మర్చిపోయి ఉంటున్నారు కొందరు.

## వసుధ ఫౌండేషన్ఆధ్వర్యంలో అరుణకుమారికి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేత



**పోడూరు, నవంబర్ 20,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జున్నూరు వసుధ ఫౌండేషన్ ద్వారా రూ 10వేల ఆర్థిక సాయంను పాలకొల్లు మండలం అరట్లకట్ట గ్రామానికి చెందిన ఆకుమర్తి అరుణకుమారి దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతోంది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు అరుణకుమారి కి వైద్య ఖర్చులకోసం ఫౌండేషన్ ద్వారా రూ.10వేల ఆర్థిక సాయం మంజూరు చేశారు. వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు గురువారం వసుధ ఫౌండేషన్ పంపించిన రూ 10వేల ఆర్థిక సాయంను అరుణకుమారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అరుణకుమారి, ఆమె భర్త వెంకట్రావు, కుటుంబ సభ్యులు, అరట్లకట్ట గ్రామస్తులు, చింతపర్రు గ్రామ నాయకులు కే వెంకటేశ్వరరావు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాలభైరవుని చెంత భక్తి శ్రద్ధలతో కూష్మాండ దీపోత్సవం



**అమావాస్య గడియల్లో భక్తులచే అభిషేకం, దీపోత్సవం**


**రెండు రోజుల పాటు పూజలు, భక్తులకు అన్నదానం**

**అనంతపురం నవంబర్ 20 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో కూష్మాండ దీపోత్సవం వైభవంగా సాగింది. పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్నకాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య పూజలు రెండు రోజుల పాటు నిర్వహించారు. ధర్మవరం నుంచే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి భక్తులచే అభిషేకాలు నిర్వహించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి.. దీపోత్సవంలో పాల్గొన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయ పై దీపాలు వెలిగించారు. పూజల అనంతరం హిందూపురంకి చెందిన లోకనాథ్, లావణ్య దంపతులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి, కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి.. అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. అనంతరం కంకణదారణ కార్యక్రమం కూడా జరిగింది. గురువారం ఆలయ పూర్వపు పూజారి శ్రీరాములు ఆచారి శివైక్యం చెందిన రోజు కావడంతో కుంటిమద్ది వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.

# సహ చట్టం కింద సకాలంలో సమాచారం ఎందుకు ఇవ్వలేదు సమాధానం ఇవ్వండి

రాష్ట్ర సమాచార కమిషనర్ రెహనాబేగం

**అనంతపురం నవంబర్ 20 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6 (1) కింద సమాచారం అడిగిన సహ చట్టం దరఖాస్తు దారునికి సకాలంలో ఎందుకు సమాచారం ఇవ్వలేదో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పిఐఓ) ఏఇ శ్రీనివాసులు సమాధానం రాతపూర్వకంగా కమిషనర్ కు సమర్పించాలని రాష్ట్ర సమాచార కమిషనర్ రెహనా బేగం ఆదేశించారు ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి గోరంట్ల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఇకి ) సమాచార హక్కు చట్టం కింద విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఇ) పరిధిలో జరిగిన కార్యకలాపాలు వాటికి సంబంధించిన నిధులు. రికార్డులు జిరాక్స్ రూపంలో అందించాలని సహ చట్టం ద్వారా సమాచారం కోరిన వి. గంగాధర్ అనే దరఖాస్తుదారానికి నెలలు గడిచిన గోరంట్ల అసిస్టెంట్ ఇంజనీర్ దరఖాస్తు దారుడైన గంగాధర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో సహ చట్టం దరఖాస్తుదారుడు రెండవ అప్లేట్ అధికారి అయిన పుట్టపర్తి డివిజన్ ఇంజనీర్ (డిఇకి ) సహ చట్టం దరఖాస్తుదారుడు పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశారు అయితే పుట్టపర్తి డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సహ చట్టం కింద పంపించిన దరఖాస్తులు స్వీకరించకుండా తిరిగి దరఖాస్తు దారుణికే వాపస్ పంపడంతో ఇదే విషయాన్ని సహ చట్టం దరఖాస్తుదారుడు వి. గంగాధర్ నేరుగా రాష్ట్ర సమాచార కమిషనర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో స్పందించిన రాష్ట్ర సమాచార కమిషనర్ రెహనా బేగం. 20 నవంబర్ 2025 గురువారం నాడు కేసు నెంబర్ 12963 / ఎస్ఐసి - ఆర్. బి / ఏపిఐసి / 2024 సంబంధించిన కేసు విచారణ జరిపారు ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ ప్రధాన కార్యాలయం గుంటూరు నుండి ఆన్లైన్ ద్వారా సహ చట్టం కోరిన దరఖాస్తు దారున్ని అదేవిదంగా సహ చట్టం కింద సమాచారం ఇచ్చే పిఐఓతో విడివిడిగా వీడియో కాల్ ద్వారా మాట్లాడుతూ వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సహ చట్టం కింద సమాచారం కోరిన దరఖాస్తుదారున్ని రాష్ట్ర సమాచార కమిషనర్ రెహానా బేగం ప్రశ్నిస్తూ సహ చట్టం కింద ఏ ఏ సమాచారం కోరారు అంటూ పాయింట్ వేజ్ గా అడిగి తెలుసుకున్నారు అలాగే విద్యుత్ శాఖ పిఐఓ ను సైతం సమాచార కమిషనర్ ప్రశ్నిస్తూ దరఖాస్తుదారుడు సహ చట్టం కింద అడిగిన సమాచారం సకాలంలో ఎందుకందించలేదంటూ కమిషనర్ పిఐఓ ను ప్రశ్నించారు సమాచారం ఇవ్వక పోవడానికి గల కారణాలు రాతపూర్వకంగా రాష్ట్ర సమాచార కమిషనర్ కు నివేదించాలని కమిషనర్ ఆదేశించారు అలాగే దరఖాస్తుదారుడు అడిగిన సమాచారాన్ని వెంటనే వాట్సాప్ ద్వారా దరఖాస్తుదారునికి సమాచారం అందించాలని రాష్ట్ర సమాచార కమిషనర్ పిఐఓ ను ఆదేశించారు దీంతో పిఐఓ స్పందిస్తూ సహ చట్టం దరఖాస్తుదారునికి ఈనెల 18.వ తేదీన తపాల ద్వారా సమాచారం అందించామని కమిషనర్ కు తెలపగా రాష్ట్ర సమాచార కమిషనర్ ఇదే విషయాన్ని దరఖాస్తు ధరణి అడగడంతో సహ చట్టం దరఖాస్తుదారుడు తనకు ఇంతవరకు ఎలాంటి సమాచారం తపాల ద్వారా తనకు అందలేదంటూ కమిషనర్ కు వివరించారు దీంతో కమిషనర్ కలుగ జేసుకుంటూ దరఖాస్తుదానికి పిఐఓ వెంటనే వాట్సాప్ మెసేజ్ ద్వారా పంపించాలని విద్యుత్ శాఖ పిఐఓ ను కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు అయితే రాష్ట్ర కమిషనర్ ఆదేశాలు పిఐఓ తుంగలో తొక్కుతూ ఇంతవరకు సహ చట్టం



దరఖాస్తుదారునికి విద్యుత్ శాఖ పిఐఓ ద్వారా ఎలాంటి వాట్సాప్ మెసేజ్ చేయలేదు రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదేశించిన విద్యుత్ శాఖ పిఐఓ వాట్సాప్ మెసేజ్ కూడా దరఖాస్తుదారునికి పంపించలేదంటే చట్టం పట్ల విద్యుత్ శాఖ పిఐఓ కు ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో రాష్ట్ర సమాచార కమిషనర్ దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అలాగే సమాచార హక్కు చట్టం పట్ల సహ చట్టం దరఖాస్తుదారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్ పైన రాష్ట్ర సమాచార కమిషనర్ కఠిన చర్యలు తీసుకోవాలని సహ చట్టం దరఖాస్తుదారులు విన్నవించుకుంటున్నారు

# ఎస్సీ, ఎస్టీల రక్షణకు చట్టం కఠినంగా అమలు చేయాలి

: కలెక్టర్ వినోద్‌కుమార్

**బాపట్ల నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాడులు, వేధింపుల విషయంలో ఏ శాఖా అధికారులూ నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.వి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు పురోగతిపై సమీక్షించడానికి గురువారం కలెక్టరేటులో నిఘా కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ, బాధితులకు న్యాయం అందించడం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు, ప్రతి అధికారికి ఇది నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. సంఘటన నమోదైన వెంటనే జీవో–95 ప్రకారం తక్షణ సహాయం, పరిహారం, అవసరమైతే ఉద్యోగ అవకాశం కల్పించే చర్యలు ఆలస్యం కాకూడదన్నారు. గత రెండేళ్లలో నమోదైన 152 కేసులకు ప్రభుత్వం రూ.1.44 కోట్ల పరిహారం చెల్లించిందని, పోలీసులు 29 కేసులపై దర్యాప్తు కొనసాగిస్తున్నారని, మరో 265 కేసులు కోర్టుల్లో విచారణలో ఉన్నాయని తెలిపారు. ఇటీవల మూడు కేసులు రాజీ పడ్డాయని, ఒక కేసులో కోర్టు శిక్ష విధించిందని వివరించారు. అన్ని కేసుల వివరాలను గూగుల్ షీట్‌లో నమోదు చేయాలని, దర్యాప్తు నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు. బాధితులు ఉద్యోగానికి అర్హులైతే వారి వివరాలు వెంటనే సిద్ధం చేసి పంపించాలని సూచించారు.



సమావేశంలో సఫాయీ కర్మచారుల నిఘా కమిటీ అంశాలపై కూడా సమీక్ష జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు సఫాయీ కర్మచారుల నమోదు జరగకపోవడం, పంచాయతీలుపట్టణ సంస్థల్లో ఈ వృత్తి తుదశకు చేరుకోవడం సానుకూల పరిణామమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఆర్థిక వనరులు పెరిగితే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. సమావేశంలో డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, కన్వీనర్ రాజదిబొరా, సభ్యులు పోతురాజు, భగవాన్ దాస్, వెంకటప్రసాద్, ఆల్‌ఫ్రెడ్ రాజ్, ఇమ్మాన్యుయేల్, సుధాకర్ తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన కార్యక్రమం

**రాయచోటి నవంబర్ 20 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి లోని శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో గురువారం నాడు విభాగం ఆధ్వర్యంలో యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ డి. లక్ష్మీ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ బి. కిరణ్ కుమార్, డాక్టర్ వెంకట శివ విద్యార్థులకు యొక్క గ్లోబల్ ప్రభావం, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు మరియు నివారణ చర్యలపై విశ్లేషణాత్మకంగా అవగాహన కల్పించారు. ముఖ్య అతిథి డా. లక్ష్మీ ప్రసాద్ అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌కు దారితీసే ప్రధాన కారణాలు, యాంటీబయాటిక్స్‌ను తప్పుడు రీతిలో వినియోగించడం వల్ల కలిగే హానికర ప్రభావాలు, డాక్టర్ సూచించిన మందులను పూర్తిగా వాడాల్సిన అవసరం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన జీవన విధానాల ప్రాధాన్యం వంటి అంశాలను వివరించారు. నియంత్రణలో యువత పాత్ర ఎంతో ముఖ్యమన్నారు.డా. బి. కిరణ్ కుమార్



మాట్లాడుతూ మెడికల్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యత పెరుగుతూ ఉండటంతో, ఇంజనీరింగ్ విద్యార్థులు ఆరోగ్యరంగానికి మరింత మద్దతు అందించగలరని అన్నారు. ఆధారిత పరిశ్రమల వల్ల మెడికల్ రంగంలో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని చెప్పారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న అనారోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా అర్హత ఉన్న వైద్యులను సంప్రదించాలి అని సూచించారు. యాంటీబయాటిక్స్ బాధ్యతాయుత వినియోగం, వైద్యుల సూచనలను ఖచ్చితంగా పాటించడం, పై సమాజంలో అవగాహన కల్పించడం యువత కర్తవ్యమని అన్నారు.



కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులతో నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి హాజరైన వైద్య నిపుణులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఆఫీసర్ కె. రెడ్డయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో యొక్క తీవ్రతపై అవగాహన పెరగడమే కాక, దాని నివారణకు సమాజం మొత్తం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని స్పష్టమైన సందేశంగా అందించారు.

## వార్డుల వారిగా ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరిద్దాం:

గుమ్మనూరు నారాయణ స్వామి

**గుంతకల్లు నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 37 వార్డులలో ప్రధాన సమస్యల ను పరిష్కరిస్తామని గుంతక ల్లు మండల టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు.గురువారం పట్టణంలోని1,2 వార్డులలో సమస్యలను ఆయన పరిశీలిం చారు.ఈ సందర్భంగా గుమ్మ నూరు నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి16 నెలల సమయంలోనే శుభోదయం కార్యక్రమం నిర్వహించి, పట్టణంలోని వార్డులు తిరుగు తూ సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలు, విద్యుత్ అంతరాయాలను పనులు ప్రజా సమస్యలను తెలుసు కొని వాటిని ఇప్పుడు పరిష్కరి స్తామని,అలాగే గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించి సిసి రోడ్లు,గోకులం షెడ్లు,పాఠశాలల మరమ్మత్తు లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అదేవిధంగా గురువారం ముఖ్యంగా గుంతకల్లు పట్టణం లోని ఒకటవ వార్డు, రెండవ వార్డ్ లో ఉన్న ప్రధాన సమస్య లను గుర్తించి, మున్సిపాలిటీ అధికారులతో కలిసి వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ మున్సిపాలిటీలో ఉన్న నిధులను ప్రధాన సమస్యలపై ఉపయోగించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశా ల మేరకు



సూచించడం జరిగింది.గుంతకల్లు పట్టణంలోని 37 వార్డులలోనూ ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి ఖచ్చితంగా అతి త్వరలో వాటిని పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తాం అని గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్,ఒకటవ వార్డు కౌన్సిలర్ ఉడుదల ప్రభాకర్,రెండవ వార్డ్ కౌన్సిలర్ మెహరునిస్సా బేగం,రెండు వార్డ్ ఇంచార్జ్ సాయి ప్రసాద్, సొసైటీ బ్యాంక్ సింగల్ విండో ప్రెసిడెంట్ తలారి మస్తానప్ప, మరియు కూటమి ప్రభుత్వ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అమృత్ పనులను వేగవంతం చేయాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**– అమృత్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్ సెక్టార్ పై పబ్లిక్ హెల్త్, నగరపాలక సంస్థ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ పరిధిలో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను వేగవంతం చేయాలని, గుత్తి, గుంతకల్లు పట్టణాల్లో జరుగుతున్న పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. అనంతపురం, గుత్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం పట్టణ పరిధిలో పెండింగ్ ఉన్న లెగిసి వేస్ట్ పై దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అమృత్ 2 పనులు, ఏఐబి పనులకు సంబంధించి పెండింగ్ ఉండకుండా చేపట్టాలని, ఆయా పనుల్లో ప్రతివారం పురోగతి తీసుకురావాలని, అలసత్వం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీలలో నీటి, ఇతర పన్నుల వసూళ్లను చేయాలని, ఇందులో మరింత పురోగతి తీసుకురావాలన్నారు.– ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, మున్సిపల్ ఆర్డీ నాగరాజు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఈఈ షాకిర్, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.


## కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాల న్యాయం జరుగుతుంది రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం

స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



**చిన్నమండెం నవంబర్ 20 ప్రజా జ్యోతి** చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

## రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నీ గణంగా సన్మానించిన ముద్దలపురం సర్పంచ్ ధనుంజయ కుడేరు మండల నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలో వైసీపీ నాయకులు,కార్యకర్తల కు వివాహ శుభలేఖలు ఇచ్చి తన అన్నా కుమార్తె వివాహానికి హాజరు కావాలని తీయచేయడానికి విచ్చేసిన రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కుడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి,మండల కన్వీనర్ బై రెడ్డి రామచంద్రా రెడ్డి,ముద్దలపురం సర్పంచ్ ధనుంజయ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,యువజన విభాగం అధ్యక్షుడు కేశన్న,వైస్ ఎంపీపీ సుబ్బమ్మ,దొంగల బయప రెడ్డి,పరమేశ్వర రెడ్డి,నాగరాజు,కలగల్ల ఎంపీటీసీ కొడుకు నీలకంఠ నాయుడు,శంకర్ నాయక్,ఇపైరు ఎంపీటీసీ రమేశ్,రాగే కిష్టప్ప,ఎర్రెప్ప యాదవ్,నాగిరెడ్డి పల్లి ధనుంజయ, మీనుగా మురళి,దేవరాజు,మిద్ది ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం

**ఆళ్లగడ్డ నవంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్స వాలు ముగింపు సందర్భం గా గ్రంధాలయ అధ్యాప కులు వైస్ ప్రిన్సిపాల్ డా సి గంగన్న విద్యార్థులకు గత రెండు రోజులుగా



వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.గంగన్న మాట్లాడుతూ గ్రంధాలయం అనేది జ్ఞానానికి అక్షర నిధి , కేవలం శాసనాలు,తాల పత్ర గ్రంధాలలో దాచిన జ్ఞానాన్ని ప్రస్తుతం పేపర్లు, పుస్తకాలు, డిజిటల్ వనరుల ద్వారా అందించడం జరుగుతుంది. కాలక్రమేనా ప్రతి గ్రామం, పట్టణంలో ఈ గ్రంధాలయాలు స్థాపించడం జరిగింది. గ్రంధాలయాలు అనేవి యువత జీవితంలో ఎంతో ముఖ్యమైన దిశగా నిలుస్తాయి. విద్యార్థులకు బాగా ఉపయోగపడే బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గాయత్రి, విజయలక్ష్మి, నాగ మస్తాన్ కాశీ విశ్వనాథ్, ప్రహ్లాదుడు, డా జయచంద్రుడు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కుటుంబాల సమస్యల పరిష్కారమే చైతన్య వేదిక లక్ష్యం



**ఆళ్లగడ్డ నవంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్** రాష్ట్రములో వున్న బ్రాహ్మణ కుటుంబాల సమస్యలు ను ప్రభుత్వ దృష్టికి తీసుకోనిపోయి వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే చైతన్య వేదిక లక్ష్యం అని బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు పీవీయెస్ వి ప్రసాదరావు, సూగురు రఘునాథరావు లు,బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి. సుబ్బారావులు తెలిపారు. ఆళ్లగడ్డ లో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికలు లో తెలుగుదేశం గెలుపు కోసం రాష్ట్రంలో కృషి చేసిన నాయకులుతో బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకుడుడొక్కా జగన్నాధం బాబు సిరిపురం శ్రీధర్ శర్మలు 2014నవంబర్ 20వ తేదీన గుంటూరు లో సమావేశం ఏర్పాటు చేసారని నేటికీ పుష్కర కాలం అయిందని నేటి వరకు బ్రాహ్మణ సమస్య లు ధ్యేయం గా తెలుగుదేశం గెలుపే లక్ష్యం గా బ్రాహ్మణ చైతన్య వేదిక పని చేస్తూ వున్నదని అన్నారు. 2014డిసెంబట్ 5వ తేదీ న సమావేశం తర్వాత కార్పొరేషన్ ఏర్పాటు పై వేదిక సీనియర్ నాయకులు నాగబాబు శ్రీధర్ తదితరులు ముఖ్యమంత్రి ని కలిసి వినతి పత్రం ఇచ్చారని తెలిపారు. ఆ తర్వాత కార్పొరేషన్ ఏర్పాటు విధి విధానాలు ప్రకటించిన తర్వాత కార్పొరేషన్ ప్రాధాన్యత బ్రాహ్మణ కుటుంబాలు కు ఏ విధంగా ఉపయోగ పడుతుందనే విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య వేదిక ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2019-24 మధ్య కార్పొరేషన్ నిర్వీర్యం అయిందని అయిన రాష్ట్రం లో బ్రాహ్మణ సమస్య లపై పత్రిక పోరాటం చేసిన సంఘం చైతన్య వేదిక అన్నారు. 2024ఎన్నికలు తర్వాత కూటమి ప్రభుత్వం అధికారం లోకివచ్చిన తర్వాత కార్పొరేషన్ పూర్తి ఏర్పాటు చేసారని ఇప్పుడు బ్రాహ్మణ సమస్యలను పరిష్కరించడానికి కార్పొరేషన్ పూర్తి స్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యమైన సమస్య లు ఉంటే ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకొని పోయే బాధ్యత కార్పొరేషన్ పాలకమండలి దే నని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని సామజిక పెన్షన్ తల్లికి వందనం స్త్రీ శక్తి పథకం అమలు ప్రశంస నీయం అని అన్నారు. ఆర్థికం గా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్న కూటమి ప్రభుత్వం కు బ్రాహ్మణులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బ్రాహ్మణ కుటుంబాలకు ప్రస్తుత ప్రభుత్వం లోనే మేలు జరుగుతుందని వారు తెలిపారు.

# మత్తు వ్యసనాలకు దూరంగా విద్యార్థుల ప్రమాణం

నషా ముక్త్ భారత్ అభియాన్ ఈ-ప్లెడ్జ్ కార్యక్రమం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో



**బాపట్ల నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భారత ప్రభుత్వ సామాజిక న్యాయ - సాధికారిత మంత్రిత్వ శాఖ సూచనలతో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా డిజేబుల్డ్, ట్రాన్స్‌జెండర్స్, సీనియర్ సిటిజన్స్ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ-ప్లెడ్జ్ కార్యక్రమం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి సిహెచ్. సువార్త విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రమాదేవి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో విశిష్ట అతిథులుగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి ఎండి సాధిక్, బాపట్ల రూరల్ సీఐ కే. శ్రీనివాసరావు పాల్గొన్నారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యలు, విద్యార్థుల్లో క్రమశిక్షణ ప్రాధాన్యతపై వారు అవగాహన కల్పించారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ డి. నిరంజన్, సైకాలజిస్ట్ పీ. అన్వేష్, ట్రైనర్ యస్.డి. మతీన్ మత్తు నుంచి దూరంగా ఉండే మార్గాలు, వ్యక్తిత్వ వికాసం గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఈగల్ టీం ప్రతినిధులు దుర్గాప్రసాద్, సురేష్, ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ డీ.ఎస్. రజియా పాల్గొన్నారు. చిన్నగంజాం ఇంటిగ్రేటెడ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఫర్ అడిక్ట్స్‌కు చెందిన ఎస్.డి. నాగూర్ బాష మత్తు బాధితులకు ఉచిత వైద్య మనోవైద్య చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడడమే ప్రధాన లక్ష్యం

పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలు
ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలుచేయండి
జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల




**నవంబర్ 20 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను సత్వరమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలని కమిటీలోని అధికారులకు సూచించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. బుజబుజనెల్లూరు నుంచి భగత్‌సింగ్ కాలనీ వరకు 9 ప్రమాదభరిత ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా అన్ని నివారణ చర్యలు సత్వరమే తీసుకోవాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. జాతీయరహదారి కూడళ్ల వద్ద సైనేజ్ బోర్డులు, సోలార్ బ్లింకింగ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండు వద్ద లోపలికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు బస్సులు నిలపకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగర పరిధిలోని మద్రాసు బస్టాండు, ఆర్టీసీ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్‌పేట ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డు మార్జిన్ ఆక్రమణలు లేకుండా వీధివ్యాపారులు ఎక్కువ సమయం ఉండకుండా ట్రాఫిక్ నివారణకు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. కందుకూరు, ఆత్మకూరు డివిజన్ల పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కలెక్టర్ ఆరాతీశారు. అత్యవసరంగా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎతొలుత పవర్‌పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల వివరించారు. ఈ సమావేశంలో ఎఎస్పీ సౌజన్య, మున్సిపల్ కమిషనర్ నందన్, ఆర్ అండ్ బి ఎస్‌ఈ రామకృష్ణ ప్రసాద్, డిటిసి చందర్, ఎన్‌హెచ్‌ఎ పిడి ఎంకె చౌదరి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని, ఆత్మకూరు ఆర్‌డివో పావని, ట్రాఫిక్, పోలీసుశాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీవితాలను మార్చే దిక్సూచి గ్రంధాలయాలు.

ప్రిన్సిపాల్ డా టి రాజేశ్వరి

**పోడూరు, నవంబర్ 20,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** జీవితాలను మార్చే దిక్సూచి గ్రంధాలయాలు అని అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాల ప్రిన్సిపాల్ డా. టి రాజరాజేశ్వరి అన్నారు.పాలకొల్లు అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు నందు గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు . ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముందుగా గ్రంథాలయ పితామహులు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ద్వారా గ్రంథాలయాల యొక్క ప్రాధాన్యతను, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థానాన్ని చేరుకోవటానికి గ్రంథాలయ పుస్తక పఠనం ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు గ్రంథాలయ ఇన్చార్జ్ టి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని తెలిపారు.కళాశాల తెలుగు విభాగాధిపతి డా.బూసి వెంకటస్వామి మాట్లాడుతూ గ్రంథాలయాలు జీవితాలను మార్చే దిక్సూసి వంటిదన్నారు. అందుకే గ్రంథాలయంలో విద్యార్థులు ఎక్కువ సమయం గడపాలన్నారు.జువాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఏదో ఒక సమయంలో గ్రంథాలయాలను సందర్శిస్తూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి సర్టిఫికెట్స్, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వి.వి.సిహెచ్. రమేష్, జి సంపత్ రావు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## లైంగిక దాడుల నివారణపై అధికారులకు ప్రత్యేక శిక్షణ



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** గుత్తి : ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ అనుమతి మేరకు, జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ ఈ.బి. దేవి ఆధ్వర్యం, ఆర్బీఎస్‌కేఎన్‌సీడీ కార్యక్రమ అధికారి డాక్టర్ జి. నారాయణస్వామి పర్యవేక్షణలో "పిల్లలపై లైంగిక దాడుల నిరోధం పై మండల స్థాయి అర్ధదిన శిక్షణ కార్యక్రమం గుత్తిలో విజయవంతంగా నిర్వహించారు.ఈ శిక్షణను డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌కు చెందిన పిల్లల మనోవైద్య నిపుణులు, బెంగళూరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన ప్రముఖ బోధకులు డాక్టర్ సుందరరావు సిరిగిరి నిర్వహించారు. పిల్లలపై లైంగిక దాడుల గుర్తింపు, నివారణ, తక్షణ స్పందన, చట్టపరమైన ప్రక్రియలు, అలాగే బాధిత చిన్నారుల సంరక్షణలో వివిధ శాఖల పాత్రలపై ఆయన ప్రదర్శనాత్మకంగా, అందరికీ సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. గుత్తి, గుంతకల్, బేతపల్లి, పెద్దవడుగూరు, క్రిష్టిపాడు, ఎద్దులపల్లి, నాగసముద్రం, వజ్రకరూరు మండలాలకు చెందిన పలు శాఖల అధికారులు ఈ శిక్షణలో పాల్గొని ఆసక్తిగా చర్చల్లో పాల్గొన్నారు.పిల్లలను రక్షించడంలో శాఖల అంతా సమన్వయంతో వ్యవహరించడం అత్యవసరమని, సమిష్టిగా పని చేసినప్పుడే పిల్లలపై లైంగిక దాడులను అరికట్టగలమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులకు, ప్రత్యేకంగా కార్యక్రమానికి స్థలం, సౌకర్యాలు అందించిన గుత్తి పట్టణ కమిషనర్ కార్యాలయ సిబ్బందికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు.



**రుద్రవరం నవంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని రుద్రవరం మెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ లింగమ్మ, స్పెషల్ స్కూల్ హెడ్మాస్టర్ ఉమామహేశ్వరి, ఆర్ నాగులవరం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సుదర్శన్ అన్నారు. గురువారం రుద్రవరంలోని గ్రంథాలయం లో జరిగిన58 వ గ్రంథాలయం వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి జి శౌ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయ వారోత్సవాలముగింపు కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయన్నారు. ఇందులో స్వాతంత్ర పోరాటంపై స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు, పుస్తక పఠనం, మాదకద్రవ్యాలపై అవగాహన, విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారన్నారు. అలాగే విద్యార్థులకు నిర్వహించిన పరుగు పందెం, మ్యూజికల్ షేర్స్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా వారు బహుమతులు అందజేశారు. విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్నటువంటి పుస్తకాలను ప్రతిరోజు చదవడం ద్వారా విజ్ఞానము పెంపొందుతుందన్నారు. అందువల్ల విద్యార్థులు పుస్తకాలను తప్పనిసరిగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మావతమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.


## విద్యార్థులు చెడు కార్యకలాపాలకు దూరంగా ఉండాలి.

...ఎస్సై మహమ్మద్ రఫీ




**రుద్రవరం నవంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్** విద్యార్థులు చెడు కార్యకలాపాలకు దూరంగా ఉండాలని రుద్రవరం ఎస్సై మహమ్మద్ రఫీ అన్నారు.రుద్రవరం మండలం పెద్ద కంబలూరు లోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నతపాఠశాల లో విద్యార్థులకు ఎస్.ఐ. మహమ్మద్ రఫీ గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు బాలల నేరాలు, మద్యపానం, మొబైల్ ఫోన్ల అతి వినియోగం వంటి అంశాల గురించి తెలుసుకుని, క్రమశిక్షణారాహిత్య కార్యకలాపాలకు ఖచ్చితంగా దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం కష్టపడి చదివి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భూపాల్ రెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పార్కు లో మాంసాహార విక్రయాలు నిషేధించాలి



**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మున్సిపల్ పార్కులో క్యాంటీన్ నిర్వహించే కాంట్రాక్టర్ సిద్ధాంతా లకు తిలోదకాలు ఇచ్చి మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా క్యాంటీన్ లో మాంసాహార వంటకాలను విక్రయిస్తూ మహాత్మా గాంధీ సిద్ధాంతాల ను అపహాస్యంచేస్తున్నాడు. కాబట్టి మున్సిపల్ క్యాంటీన్ లో మాంసాహార విక్రయాలు ఆపాలని, క్యాంటీన్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# దర్గామిట్ట. నెల్లూరు హైస్కూల్ నందు అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది .

**నవంబర్ 20 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** తేదీ 20.11.2025 న జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం ద్వారా అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని జడ్పీ హైస్కూల్ దర్గా మిట్ట,నెల్లూరు నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారిక అధికారిని శ్రీమతి. బి హే నా సుజన గారు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించడం జరిగింది . ఈ రోజున అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం కావున ఈరోజు పిల్లలందరికీ ఎంతో ముఖ్యమైన రోజు అని చిన్నారులు సమాజానికి, దేశానికి విలువైన సంపద. భావి పౌరులైన వీరి భద్రత, సంరక్షణ, అభివృద్ధికి అందరమూ ప్రాధాన్యం ఇవ్వాలి. బాల్యం ఆనందంగా సాగేలా చర్యలు తీసుకోవడంతోపాటు పిల్లల్లోనేర్చుకోవాలి, ఎదగాలనే తపన కలిగించే వాతావరణాన్ని కల్పించాలి. ప్రభుత్వాలతో సహా ప్రతి ఒక్కరూ బాలల సంక్షేమానికి పెద్దపీట వేయాలనే లక్ష్యంతో ఏటా నవంబరు 20న 'అంతర్జాతీయ బాలల హక్కుల ' నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా పిల్లలు ఎదుర్కొంటోన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడ ము






వారికి ఉన్న హక్కుల గురించి సమాజానికి తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలు నేటికీ విద్య, ఆరోగ్యం, ఆనందమయ జీవితాన్ని పొందడంలో తమ హక్కులను కోల్పోతున్నట్లు యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్ (యునిసెఫ్) వెల్లడించింది. ముఖ్యంగా బాలికలు తమ హక్కులను పొందలేకపోతున్నారని పేర్కొంది. పిల్లలపై జరుగుతున్న అకృత్యాల గురించి అందరూ అవగాహన కలిగి వాటిని ఎదుర్కొనే లాగా తయారవ్వాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ గారు శ్రీ మురళీధర్ గారు మాట్లాడుతూ 1989 నవంబర్ 20వ తారీఖున ఐక్యరాజ్యసమితిలో ప్రపంచ దేశాలు బాలల హక్కుల పైన సంతకం చేయడం జరిగిందని అప్పటినుంచి ప్రభుత్వాలు బాలలకు విద్య కనీస వసతులు కల్పిస్తూ తల్లికి వందనం మధ్యాహ్న భోజన పథకాలు పథకాల ద్వారా పిల్లల హక్కుల్ని కాపాడడంలో కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిడి సోషల్ వెల్ఫేర్ శ్రీమతి. శోభారాణి గారు ,బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ శ్రీమతి. టి మాధవి గారు జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీ .బి సురేష్ గారు లేబర్ డిపార్ట్మెంట్ నుండి శ్రీ .వెంకటేశ్వర్లు గారు శ్రీ.సతీష్ గారు, డైరెక్టర్ శ్రీ ఐ. శ్రీనివాసరావు గారు స్కూల్ హెడ్మాస్టర్ శ్రీ .కృష్ణారెడ్డి గారు అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సంబంధించి సందేశాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో, ఐసిపిఎస్ సిబ్బంది మరియు స్కూల్ సిబ్బంది ,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# పత్తికొండ నియోజకవర్గం లోని చెరువులకు నీళ్లు నింపి పంట కాలువల ద్వారా సాగునీరు అందించకపోతే మరో మహా ఉద్యమాన్ని చేపడతాం

సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ హెచ్చరిక

**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ నియోజకవర్గం లోని చెరువులకు నీళ్లు నింపి పంట కాలువల ద్వారా సాగునీరు అందించకపోతే మరో ఉద్యమాన్ని చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం పార్టీ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఈరోజు పత్తికొండ నియోజకవర్గంలో సిపిఎం పార్టీ మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టింది. తేరు బజార్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గం నుండి గెలుపొందిన ప్రజాప్రతినితులు మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి అయినప్పటికీ ఈ ప్రాంతం ఏమాత్రం అభివృద్ధికి నోచు కోకపోవడం బాధాకరమైన అంశమని ఆయన తెలియజేశాడు. కనీసం హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్లు నింపి పంట కాలువలను తవ్వడం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగానికి ఎంతో ఉపయోగపడేదని ఆ మాత్రం పని కూడా చేయలేని చేతగాని ప్రజా ప్రతినిధులు గెలవడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని ఆయన విమర్శించాడు. చంద్రబాబు నాయుడు పత్తికొండ నియోజకవర్గానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా ఈ ప్రాంతంలో చెరువులు నింపి సాగునీరు అందించడం నా బాధ్యత అని అలాగే టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మించడం తన బాధ్యత అని చెప్పిన పెద్దమనిషి సంవత్సర కావస్తున్న ఎక్కడ తీసిన గొంగళి అక్కడే ఉంది తప్ప ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు మరి స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన నిలదీశాడు. కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం చేపట్టడం ద్వారా శాశ్వత కరువు నివారణ చేపట్టవచ్చు అని ఆయన తెలియజేశాడు. కానీ అలా చేయకుండా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గోదావరి బానకచర్ల ప్రాజెక్టు తీసుకుని వస్తానడం ప్రజల్ని మోసం చేయడం తప్ప మరోటి కాదని ఆయన ఘాటుగా విమర్శించాడు. పదివేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే కర్నూలు జిల్లా సాగునీటి ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశమున్నప్పటికీ దాని గురించి ఏ మాత్రం ఆలోచించకుండా 85 వేల కోట్లు ఖర్చుపెట్టి బనక చర్ల ప్రాజెక్టు తెస్తానన్నడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించాడు. ఈ సంవత్సరం ఈ ప్రాంతంలో అధిక వర్షాల వల్ల పత్తి, ఉల్లి, టమోటా,వేరుశనగ పంటలు బాగా దెబ్బతిన్న అలాంటి రైతుల రైతులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం ఆందోళన కలిగించే అంశం అని ఆయన తెలియజేశాడు. ఇప్పటికైనా ప్రభుత్వం పంట నష్టపోయిన టమోటా,పత్తి, వేరుశనగ రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి సాగునీటి వనరులు రైతాంగానికి అందించకపోతే రాబోయే కాలంలో మరో ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించాడు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు గారు మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి ప్రజలు ఉపాధి లేక వేలాదిమంది వలసలు వెళుతున్న కళ్ళులేని గుడ్డివాడి లాగా ఈ ప్రభుత్వం చూస్తూ ఉన్నది తప్ప వలసలు నివారణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఈ ప్రాంత ప్రజల పట్ల టిడిపి కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో చాలా స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన విమర్శించాడు. ఈ ప్రాంతంలో ఏ గ్రామానికి వెళ్లిన గుంతల రోడ్లు కనబడు




తున్నాయి తప్ప ఏ ఒక్క రోడ్డు కూడా మరమ్మత్తు చేసినట్టు కనబడకపోవడం ఆందోళన కలిగించే అంశమని ఆయన తెలిపాడు. కనీసం రోడ్లు మరమ్మత్తు చేయడానికి కూడా చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఉండడం ప్రజల దౌర్భాగ్యం అని విమర్శించాడు. అందుకోసమే ఈ ప్రాంత అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ ఉద్యమాన్ని చేపట్టిందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశాడు టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పత్తికొండ మండల నాయకులు రంగారెడ్డి, దస్తగిరి, గోపాలు, రవిచంద్ర, తుగ్గలి మండల నాయకులు శ్రీరాములు, కొండారెడ్డి, భాస్కర్ రెడ్డి, దేవనకొండ సూరి, బజారి, మద్దికేర నాయకులు రాముడు, %ూచీవీ% నాయకులు పెద్ద కాశన్న, రమేష్ గ్రామాల పేర్లు, రైతు సంఘం నాయకులు హొసూరు గంగన్న రాజశేఖర్, డివైఎఫ్ఐ నాయకులు దుగ్గెన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుజులు, శికామణి, నరసన్న, చక్రాల నారాయణ, కోతిరాల నగేష్, దూదేకుండా కాసిం, పుచ్చకాయల మాడ, కాశీనాథ్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# సిఐఐ సమ్మిట్‌లో ప్రకటించిన పెట్టుబడులు బూటకం

- ప్రభుత్వం ప్రచారం చేస్తున్న అభివృద్ధి కథనం పూర్తిగా మాయాజాలం
- గత వైసిపి ప్రభుత్వం లోనే పూర్తయిన పాత ఒప్పందాలను పునరుద్ధరణ చేసిన కూటమి సర్కార్
- వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్

**ఆముదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్:**ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించామని చెబుతున్న సీఐఐ సదస్సు 2025 లో ప్రకటించిన పెట్టుబడులు,ఎంవోయులు, ఉద్యోగాల గణాంకాలన్నీ వాస్తవం కాదని,వీటి వెనుక ఉన్న నిజాన్ని ప్రజల ముందుకు తేవాల్సిన అవసరం ఉందని వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు.గురువారం ఆముదాలవలసలోని తన నివాసంలో మీడియాతో చిరంజీవి నాగ్ మాట్లాడారు ప్రభుత్వం ప్రచారం చేస్తున్న అభివృద్ధి కథనం పూర్తిగా సంఖ్యల మాయాజాలం అని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం 613 సంతకాలు అయ్యాయని చెప్పింది.కానీ వాటిలో ఎన్ని పూర్తిగా కొత్త పెట్టుబడులు అనే విషయాన్ని తేటతెల్లం చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ కాలంలోనే పూర్తయిన పాత ఒప్పందాల పునరుద్ధరణను కూటమి సర్కార్ తమ గొప్పగా చెప్పుకోవడం ఆక్షేపనీయమన్నారు. ఈ కీలక విషయాల్లో ఒక్కటీ ప్రభుత్వం వెల్లడించకపోవడం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోందన్నారు.సీఐఐ సమ్మిట్‌లో మొత్తం రూ.13.25 లక్ష కోట్ల పెట్టుబడులు వస్తాయంటూ ప్రభుత్వం చెప్పిన గణాంకాలను తీవ్రంగా తప్పుపట్టిన ఆయన,ఇలాంటి భారీ పెట్టుబడులకు అవసరమైన ప్రాజెక్ట్ వివరాలు,లొకేషన్, భూముల కేటాయింపు, ఆమోదాలు ఏవి ప్రజలకు చూపించపోవటం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. పెట్టుబడి అంటే పేజీ మీద ఉన్న ఎం వో యు కాదని,అది నేల మీద కనిపించాలన్నారు.అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలతో జరిగిన ప్రాజెక్టులు ఎంవోయులు పెట్టుబడుల చర్చలు వీటిలో చాలా వరకు గత వైసీపీ సర్కార్ హయాంలోనే ప్రారంభమైనవన్నారు. ఈ విషయాన్ని విజ్ఞులైన ప్రజానీకం గుర్తెరగాలన్నారు.ఇప్పుడు వాటినే కొత్తవిగా చూపించి,కూటమి ప్రభుత్వం ప్రజలను తప్పుదారిపట్టిస్తుందని విమర్శించారు. నూతన ఒప్పందాలలో భాగంగా ఏర్పాటు అయ్యే పరిశ్రమలు ద్వారా 1.63 లక్షల ఉద్యోగాలు వస్తాయంటూ చేస్తున్న ప్రచారం ఉత్తిదేనన్నారు. కానీ కొన్ని రంగాల్లో పెట్టుబడి, ఉద్యోగాల నిష్పత్తి వాస్తవానికి సరిపోకుండా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులు వచ్చినా ఉద్యోగాలు చాలా తక్కువన్నారు. ఐటీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో ఉద్యోగాలు ఎంత వస్తాయి అన్న వివరాలు ప్రభుత్వం చెప్పడంలేదన్నారు.ఇవన్నీ సంఖ్యల ఆటలేనని విమర్శించారు. ప్రతి సదస్సు తర్వాత ప్రభుత్వమే చెప్తుంది ఎం వో యు లు గ్రౌండ్ చేస్తున్నామని.. .కానీ ఏ కంపెనీ భూమి తీసుకుంది? ఏ ప్రాజెక్ట్ నిర్మాణానికి వెళ్లింది? ఎవరు ఉత్పత్తిని ప్రారంభించారు? అనే కీలక విషయాల్లో స్పష్టత కరువైందన్నారు. పారదర్శకత లేకపోవడమే ప్రజల్లో అనుమానాలకు కారణమని అన్నారు.సమ్మిట్ కోసం విశాఖలో చేసిన సౌందర్యీకరణ పనులపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.60 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెప్పినా, ఎక్కువగా కనిపించినది తాత్కాలిక పెయింటింగ్,ప్యాచింగ్ తప్ప మరేమీ కాదన్నారు.ఈ ఖర్చు నిజంగా ఎక్కడైంది?




ప్రజలు తెలుసుకోవాల్సిన హక్కు ఉందని పేర్కొన్నారు.తాము అభివృద్ధిని వ్యతిరేకించడం లేదని, అభివృద్ధి నిజమైనదిగా, పారదర్శకంగా ఉండాలన్నదే తమ అభిమతం అన్నారు .ప్రకటనలు కాకుండా ప్రాజెక్టుల జాబితా,గ్రౌండింగ్ వివరాలు ,పెట్టుబడుల ఆధారాలు,ఉద్యోగాలు కల్పన వంటివి ప్రజలకు చూపించాలన్నారు.నిజమైన డేటా ఉంటే ప్రభుత్వం దాచాల్సిన పని ఉండదన్నారు.

## మాల మహానాడులో నూతన సభ్యులు చేరిక

**ఆళ్లగడ్డ నవంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్** మాలల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రతినిత్యం కృషి చేయడం మాలల సమస్యల పట్ల పోరాటాలు చేస్తున్న మా జాతీయ నాయకుడు ఇమ్మానియేల్ ను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది రాష్ట్ర మాల మహానాడులో సభ్యులుగా చేరెందుకు ముందుకు వస్తున్నారని అందులో భాగంగానే గురువారం నాడు ఆళ్లగడ్డ తాలూకాకు సంబంధించి పలువురిని రాష్ట్ర మాల మహానాడు (ఇమ్మానియేల్ వర్గం) సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందని రాష్ట్ర మాల మహానాడు (ఇమ్మానియేల్ వర్గం) నంద్యాల జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని రాష్ట్ర మాల మహానాడు కార్యాలయంలో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన సభ్యులను సంఘంలోనికి ఆహ్వానించారు ఈ సందర్భంగా సంఘం నాయకులు చంద్రశేఖర్, చక్రవర్తి, బద్రి



వెంకటనారాయణ లో ముగ్గురు సభ్యులను సంఘంలోనికి కండువాలను కప్పి గుర్తింపు కార్డులను ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేందుకు రాష్ట్ర మాల మహానాడు జాతీయ నాయకుడు ఇమ్మానియేల్ సంఘాన్ని స్థాపించారని సంఘం యొక్క లక్ష్యాలను గుర్తుంచుకొని సంఘానికి మంచి పేరు తెచ్చేలా పనిచేస్తామని నూతన సభ్యులతో వారు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో నూతన సభ్యులు సత్యరాజు వెలగల ఇమ్మానియేల్ మూల ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## కడపలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి కామెంట్స్

చంద్రబాబు జిల్లా పర్యటన వల్ల ఒరిగిందేమీ లేదు!

సీఎం పర్యటన కాదు..చీకటి దొంగ పర్యటనలా ఉంది!




**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కొద్ది మంది వ్యక్తులను సెలక్ట్ చేసుకొని సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారు. రైతులకు ఏమి చేయబోతున్నాడో చెప్పలేదు. మహానాడు నిర్వహించినా కడప జిల్లాకు ఒక్క పని చేసింది లేదు. 15 రోజుల్లో ఉక్కు ఫ్యాక్టరీ పనులను ప్రారంభిస్తామని చెప్పి ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. మాటలు తప్ప చేతల్లో శూన్యమే! 7లక్షల మంది రైతులకు తగ్గించి, కౌలు రైతులకు ఇవ్వకుండా ఎగొట్టి అన్నదాత సుఖీభవ అమలు చేశానని చెప్పుకోవడానికి సిగ్గు ఉండాలి. ఒట్టి మాటలు కట్టి పెట్టి చేసే మేలు ఏమిటో చెప్పు. జిల్లాలో తుఫాన్ కారణంగా నష్టపోతే రైతంగాన్ని ఆదుకున్న పాపాన పోలేదు. వ్యవసాయం దండగా అని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. జగన్ హయాంలో రబీ, ఖరీఫ్ సీజన్ లో నష్టపోతే అప్పుడే రైతంగాన్ని ఆదుకోవడం జరిగింది. అన్ని నేనే చేశానని నా వల్లే సాధ్యం అయ్యిందని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు. మట్టి ఇసుక మాఫీయాను, కల్తీ మధ్యాన్ని అరికట్టి ఉంటే గొప్పలు చెప్పినా ప్రజలు నమ్ముతారు. 2014లో కూడా ఇవే కూతలు.. చేసిందేమి లేదు. ఒరిగిందేమి లేదు. చంద్రబాబు జీవితంలో ఒక్క ప్రాజెక్ట్ కట్టిన పాపాన పోలేదు.డబల్ ఇంజెన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి మేలు జరిగిందేమి లేదు. ఇవిఎం ల ద్వారా గెలవడం తప్ప. ఆదినారాయణ రెడ్డి చెప్పేదే సోది. పూటకో మాట మాట్లాడే ఆదినారాయణ రెడ్డిని ప్రజలు పట్టించుకోరు అని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో వృద్ధ శరణాలయం ప్రారంభం



**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలలో వున్న వృద్ధ బ్రాహ్మణుల సౌకర్యార్థం అన్ని వసతులు, అత్యంత ప్రేమాప్యాయతలతో సనాతన సాంప్రదాయ ఆచార వ్యవహారాలను పాటిస్తూ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం, ప్రొద్దుటూరు వారి సౌజన్యంతో శ్రీ అన్నపూర్ణేశ్వరి వృద్ధ శరణాలయం ను స్థానిక టీచర్స్ కాలనీ యందు 21-11-2025 తేది శుక్రవారం ఉదయం 9 గంటలకు దండపాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శ్రీ కామరాజు దండపాణి గారిచే ప్రారంభిస్తున్నందులకు సంతోషిస్తూ, బ్రాహ్మణ బంధువులందరూ హాజరై తమ అమూల్యమైన సలహాలు, సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయవలసిందిగా కోరిన యీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం, ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షుడు జీవకళ ధనుంజయశర్మ, కోశాధికారి తాటిపాటి రామగోపాలశర్మ, కార్యదర్శి మైదుకూరు సూర్యప్రకాష్ లు పాల్గొనడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

- వినియోగదారులు గమనించి సహకరించాలి

- మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** లైన్ కు అడ్డు గా ఉన్న చెట్లు కొమ్మలు తొలగిచుటకు , సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ ఇతర మరమత్తులు చేయుట కారణంగా తాడివలస సబ్ స్టేషన్ పరిది లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తెలిపారు. తాడివలస సబ్ స్టేషన్ పరిధిలో గల తాడివలస ఫీడర్, గోరంట ఫీడర్, వాల్తేర్ ఫీడర్, లిఫ్ట్ ఇరిగేషన్ ఫీడర్స్ లో గల తాడివలస, బెలమాం, జగన్నాధపేట, లొద్దలపేట, గోకర్ణపల్లి, కావలి, ,వాల్తేరు గోరింటా, లైదాము సిరిపురం, యాగాటిపేట, లొట్ట పేట, సిరిపురం, తదితర గ్రామాలకు నేడు శుక్రవారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నము 2 గంటల వరకూ ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## చదువునే శక్తిగా మార్చుకుందాం

౧ నరేంద్ర వర్మ



**బాపట్ల నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల ఆఫీసర్స్ క్లబ్ ఎదుట ఉన్న ప్రజా గ్రంథాలయంలో నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవ ముగింపు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, చదువు సంస్కృతి ప్రతి ఇంటికి, ప్రతి యువకుడికి చేరాలని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో కూడా పుస్తకానికి ఉన్న విలువ ఏ మాత్రం తగ్గలేదు. యువత చేతుల్లో ఫోన్‌తో పాటు ఒక మంచి పుస్తకం ఉండాలి అని ఎమ్మెల్యే అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, బాపట్లలో నూతన గ్రంథసంపదను పెంచేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. గ్రంథాలయ వారోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠకుల ప్రోత్సాహక పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, స్థానిక విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సి.డి.ఎఫ్ మోడల్ ,బాలబడి పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం లోలుగు ఉపహార్ సంస్థ వద్ద పలు అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలకు యూత్ క్లబ్ బజ్జి పురం స్వచంద సంస్థ ఆధ్వర్యంలో సి.డి.ఎఫ్ మోడల్ , బాలబడి పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహించారు. ఇండియా లిటరసీ ప్రాజెక్టు బెంగళూరు వారి సహకారంతో నిర్వహించబడుతున్న స్కూల్ రెడీనెస్, బాలవికాస్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జి సిగడాం , పొందూరు , ఎచ్చెర్ల మండలాల్లో పూర్వ ప్రాథమిక తరగతులకు బోధిస్తున్న 63 అంగన్వాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో శిక్షణను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస ప్రాజెక్టు సి.డి.పి. ఓ ఎం.వి . కె సత్యశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్క అంగన్వాడీ కార్యకర్త తమ తమ పరిధిలో ఉన్న సెంటర్లను మోడల్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. డాల్ హౌస్ అనే కాన్సెప్ట్ చాలా కొత్తగా ఉందని దీనిని అమలులోకి తీసుకువస్తే ప్రయోజనకరంగా ఉంటుందని , పిల్లల నమోదు సంఖ్య కూడా పెరుగుతోందన్నారు. ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి సుజాత కార్యక్రమాల గురించి వివరించారు. విద్యార్థుల భవిష్యత్ పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతోనే ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి మాధవి మాట్లాడుతూ ఊర్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టి.ఎల్. ఎం ద్వారా బోధన చేయడం వల విద్యార్థులు బాగా అభ్యసించగలరన్నారు. విద్యా వ్యవస్థ విద్యార్థి కేంద్రీకృతం గా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్యం కోసమే యూత్ క్లబ్ పనిచేస్తుందని,ప్రాజెక్ట్ చేస్తున్న కార్యక్రమాలు ప్రాజెక్ట్ అభివృద్ధి పథంలో పిల్లలతో చేస్తున్న అన్ని కార్యక్రమాలు గురించి వివరించారు. ప్రాజెక్టు ఎం.డి.ఎల్.ఎస్ కో ఆర్డినేటర్ టి. కరుణాకరరావు మాట్లాడుతూ ఈ శిక్షణ ను సక్రమంగా వినియోగించుకొని ఫీల్డ్ లో అమలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో భాగం గా ట్రైనింగ్ తీసుకున్న ప్రతి అంగన్వాడి వర్కర్ కు టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపహార్ సిబ్బంది శ్రీనివాసరావు , మా ప్రాజెక్ట్ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ వై. శంకరరావు, ఎ.రమణమూర్తి, కె.శ్రావణి, యు.మెహెర్ వాణి,ఎం.డి. ఎల్.ఎస్ ఫెసిలిటేటర్ బి.సంతోషి, పి.అప్పలనాయుడు, ఐ.రాధ, ఎ.అప్పలనాయుడు, వై.వాసంతి మరియు సంస్థ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి

**-యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ డిమాండ్.**

**బద్వేల్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్)** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి పూర్తిగా వెసులుబాటు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బద్వేలు లోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారికి టెట్ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలన్నారు. దీని కోసం సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు ప్రకటించిందని, అయితే ఇంతవరకు రివ్యూ పిటిషన్ వేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వెంటనే రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంతో కూడా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తగిన విద్యార్హతలతో డిఎస్సీ పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపికై దశాబ్దాల తరబడి ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తున్న వారిని ఇప్పుడు మరలా టెట్ పరీక్ష రాయాలనడం సరికాదని ఆయన పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టంలో మార్పులు తెస్తూ అవసరమైతే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్ట సవరణ చేయాలన్నారు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యుటిఎఫ్ పోరాట కార్యక్రమాల్ని చేపడుతున్నదన్నారు. ఇందులో భాగంగా ఈనెల 20 నుంచి 27 తేదీ మధ్యలో లోక్ సభ, రాజ్యసభ సభ్యులకు చట్ట సవరణ చేసేలా ప్రయత్నించాలని కోరుతూ వినతి పత్రాలు అందిస్తు న్నామన్నారు. డిసెంబరులో డివిజన్, జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాల్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో ఇప్పటికే యుటిఎఫ్ భాగస్వామ్యంగా ఉన్న అఖిలభారత సంస్థ అయిన ఎస్టీఎఫ్ఐ ద్వారా రివ్యూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పిటిషన్లు వేశాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్లు వేసి లక్షలాదిమంది ఉపాధ్యాయులు ఆందోళన చెందకుండా టెట్ మినహాయింపు



పొందేలా చూడాలని కోరారు. జనవరి 29న టెట్ తో పాటు పలు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరదాసరి క్రిస్టఫర్, ఎస్.ఎం.డి.గౌస్ పాల్గొన్నారు.

# విజయ భవాని ఆలయం నందు మహా అన్నదాన కార్యక్రమం

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో స్వామి కళ్యాణమండపం ఎదురుగా ప్రశాంతినగర్ లో వెలసి ఉన్న శ్రీ విజయ భవాని ఆలయం నందు కార్తీక మాసం పుణ్య దినమున సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దూసి హాయ్ గ్రేవ్ రావ్ గురు భవాని తంబి భవాని ఆధ్వర్యంలో భవాని మాల ధారణ భవానులకు , అయ్యప్ప మాలధారణ స్వాములకు , వెంకటేశ్వర స్వామి మాలాధారణ స్వాములకు, శివమాల ధారణ స్వాములకు ఇతర దీక్షను తీసుకున్నటువంటి స్వాములందరినీ సుమారుగా ప్రతిరోజు 150 నుంచి 200 వరకు స్వాములను ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటికి 16 రోజులు పూర్తి చేసుకున్న



సందర్భంగా మతలబు పేట గ్రామ వాస్తవ్యులు ,సనపల రాజు, సుభాషిని వాళ్ల పుత్రుడు శరత్ బాబు చే అన్నదానం



కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# నిఘా నీడలో మైదుకూరు

**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు పట్టణంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సొంత నిదులతో ఏర్పాటు చేసిన పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్ ప్రారంభం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 77 సి సి కెమెరాలు పట్టణంలో ఏర్పాటు .. కెమెరాలతో మహిళల భద్రత, రౌడీల భరతం పట్టేందుకు, రోడ్ సేఫ్టీ పై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి. మైదుకూరు డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్' ను ప్రారంభించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మైదుకూరు ఎం.ఎల్.ఏ పుట్టా సుధాకర్ యాదవ్, కర్నూల్ రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్, జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. పట్టణంలో మహిళల భద్రత, రౌడీల భరతం పట్టేందుకు, రోడ్ సేఫ్టీ పై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. నిరంతరం నిఘా ఉంచేందుకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, దొంగతనాలు, ఈవ్ టీజింగ్, తదితర నేరాల కట్టడిలో కీలక పాత్ర పోషించనున్న 'పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్'.. పట్టణంలో ఏర్పాటు చేసిన 77 సి.సి కెమెరాలు సెంటర్ కు అనుసంధానం. ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా. కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ టెక్నాలజీ వాడడంలో పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతున్నదన్నారు. డిపార్ట్మెంట్ నినాదం "ఇన్విసిబుల్ పోలీస్ – విసిబుల్ పోలీసింగ్" అంటే పోలీస్ కనిపించకున్న తన డ్యూటీ కనిపిస్తే చాలు అని ఆ విధంగా కమాండ్ కంట్రోల్ కార్యాలయం నుండి పట్టణం మొత్తాన్ని డేగ కళ్ళతో పహారా కాస్తుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఈ సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన 20 లక్షల సొంత నిధులను కేటాయించి పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరించినందుకు గౌరవ శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల పనితీరును గమనించి ఈ మొత్తం కార్యక్రమాన్ని దగ్గరుండి పూర్తి చేసిన డిఎస్పీ రాజేంద్రనాథ్, పట్టణ సి ఐ కె. రమణారెడ్డి, ఎస్సై చిరంజీవిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు మౌళిక వసతుల కల్పనలో కొన్ని పరిమితులు పరిధులు వుంటాయని అటువంటప్పుడు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ లాంటి వారు విధి నిర్వహణకు అవరమయ్యే వాటిని సమకూర్చడం గొప్ప విషయమని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం తమ ఉన్నతాధికారి కర్నూల్ రేంజ్ డి ఐ జి డా. కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్ చేతులమీదుగా జరగడం అందులో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక శాసనసభ్యుల గురించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రజల భద్రత పట్ల బాధ్యత తీసుకుని పోలీస్ సిబ్బందికి విధుల నిర్వహణలో ఒక



అజేయ అస్త్రం లా ఉపయోగపడే సీసీ కెమెరాల ఏర్పాటుకు సాయం చేయడం..పోలీస్ శాఖకు నేరస్థుల ఆట కట్టించడానికి అదనపు శక్తి ఇచ్చినట్లే అని పేర్కొన్నారు. సెంటర్ ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించి స్వంత నిధులు సమకూర్చిన మైదుకూరు ఎం.ఎల్.ఏ పుట్టా సుధాకర్ యాదవ్ తో పాటు కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్ ని, జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ని, అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబుని, మైదుకూరు మునిసిపల్ కమిషనర్ రంగ స్వామిని డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్ ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమంలో మైదుకూరు సబ్ డివిజన్ లోని సి.ఐలు, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో కోటి సంతకాల సేకరణ ఉద్యమం



**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇవాళ ప్రొద్దుటూరు పట్టణంలోని వస్త్రభారతి అలాగే న్యూ వస్త్రభారతి క్లాత్ మార్కెట్లలో సంతకాల సేకరణ చేపట్టిన వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పలువురు వై.యస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 20** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని చింతకొమ్మదిన్నె శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ప్రజా వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర గారు మాట్లాడుతూ, "గ్రంథాలయాలు ఉన్నత శిఖరాలకు చేర్చేవి. గాడిచర్ల హరిసరుత్తమ రావు గారి కృషివల్లనే ఈరోజు మనం గ్రంథాలయాలను ఉపయోగించుకునే అవకాశం వచ్చింది. ఆయన స్వాతంత్ర సమరయోధుడు, చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి విశేష సేవలు చేశారు," అన్నారు.రామానుజన్ రెడ్డి గారు మాట్లాడుతూ, "గ్రంథాలయాలలో తెలియని ఎన్నో విషయాలు దాగి ఉంటాయి. గ్రంథాలయాలు దేవాలయాల వంటివి. మన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు డిజిటల్ లైబ్రరీలను ఏర్పరచాలని చెప్పడం చాలా శుభపరిణామం," అని అన్నారు.ఉపాధ్యాయులు రెడ్డన్న గారు మాట్లాడుతూ, "గ్రంథాలయాలు ప్రజలను విజ్ఞానవంతులను చేసి చైతన్యవంతులను చేస్తాయి. గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ గారు గ్రంథాలయ ఉద్యమానికి అపార సేవలు అందించారు," అన్నారు. హెల్త్ సూపర్వైజర్ జనార్దన్ గారు మాట్లాడుతూ,"పుస్తక పఠనం మన ఆలోచనలను నిర్మాణాత్మకంగా మలుస్తుంది. గ్రంథాలయాల్లో మనకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు లభిస్తాయి. మొబైల్ ఫోన్ల అధిక వినియోగం ఆరోగ్యానికి హానికరంబీ వాటి నుండి దూరంగా ఉండి పఠన అలవాటును పెంపొందించుకోవాలి," అన్నారు.

## వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కృషి బాపట్లలో సీయం నిధుల పంపిణీ



**బాపట్ల నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్లలో అర్హత నిర్ధారణ చేసిన 25 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.14.70 లక్షల విలువైన సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ బుధవారం పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అవసరం ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నమ్మకం పెంచే విధంగా సాయం అందిస్తున్నామని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం సీయం రిలీఫ్ ఫండ్ ఒక భరోసాగా మారిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు.

## జలజీవన్ మిషన్ పనులను పరిశీలించిన ఆర్. డబల్యూ. ఎస్ అధికారులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో జరుగు తున్నటు వంటి జలజీవన్ మిషన్ పనులను ఆర్. డబల్యూ. ఎస్ డి ఈ సుబ్బలక్ష్మీ ,జె.ఈ రాజు పరిశీలించారు.ఈ సందర్భంగా పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేశారు. పనులను శరవేగంగా పూర్తి చేసి ఇంటింటికీ త్రాగునీరు అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు,స్కూల్ చైర్మెన్ శేషగిరి రావు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు

**గుంతకల్లు నవంబర్ 20 (ప్రజా జ్యోతి):**స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ (ఎస్ కే పి) డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో గురువారం కళాశాల ప్రిన్సిపల్ డా. ఏ లక్ష్మయ్య అధ్యక్షతన, కళాశా ల గ్రంధాలయ విభాగాధిపతి సయ్యద్ మహమ్మద్ జహోరుల్లా ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించబ డుతున్న గ్రంథాలయ వారోత్స వాలను నిన్నటితో ముగించ డం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక గ్రంథాలయ గ్రేడ్ వన్ లైబ్రరీన్ సుజాత మాట్లాడు తూ కళాశాల లైబ్రరీ వారు ఈ వారం రోజులపాటు నిర్వహిం చిన అనేక పోటీ లను ఆమె ప్రశంసించడం జరిగింది.అలాగే విద్యార్థులు తప్పనిసరిగా లైబ్ర రీనీ సందర్శించి, అక్కడున్న పుస్తక జ్ఞానాన్ని ఆర్జించి విజ్ఞాన వంతులై, మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యా ర్థులు చాలా ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించినందుకు వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, కళాశాలలోని లైబ్రరీ లో 40 వేలకు పైగా పుస్తకాలు ఉన్నా




యని, వాటిని సద్వినియోగ పరుచుకోవాలని తెలియజేశా రు. కార్యక్రమంలో భాగంగా ఈ వారం రోజుల్లో నిర్వహించిన వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహు మతుల ప్రధాన జరిగినది.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ జమీలా




బీబి, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కే. గోపి నాయక్, లైబ్రేరియన్ ఎం. మల్లేష్, మీడియా కోఆర్డినేటర్ కె.రాజశేఖర్, అధ్యాపకులు ఎన్ ఏ అల్తాఫ్, డా. సి.బాల కృష్ణ,వాణిశ్రీ, దేవి చైతన్య, డా. ఎస్ పావని, శివశంకర్, బి. శివ ప్రసాద్, పి శ్రీనివాసులు, జి. సురేష్ లు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం

**గుంతకల్లు నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** కసాపురం గ్రామం శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ,ఆలయ ధర్మకర్త తలారి తేజ కార్తీక మాసం అమావాస్య సందర్భంగా శ్రీ లక్ష్మీ నారాయణ దేవస్థానం నందు లక్ష్మీ నారాయణులకు వైభవంగా కళ్యాణం నిర్వహిం చారు.ఈ కళ్యాణ కార్యక్రమం లో ఉభయదారులు గిరి/రాజేశ్వరి మరియు భక్తాదులు పాల్గొని కనులారా కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తాదులు ప్రతి ఒక్కరికి స్వామివారి ఆశీస్సు లు ఉంటాయని శ్రీ చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సంకల్పసిద్ధి దేవస్థానం ఈ దేవస్థానంలో భక్తాదులు అనుకున్న కోరికలు తప్పకుం డా నెరవేరుతాయి అని తెలిపారు.కళ్యాణం కాలేనీ అమ్మాయిలకి అబ్బాయిలకి ఈ కళ్యాణం లో పాల్గొనిన కళ్యాణం చేయించిన తప్పకుం డా కళ్యాణం జరుగుతుందని తెలిపారు.అనంతరం భక్తాదు లకి తీర్థ ప్రసాదాలు అందించా రు. అమావాస్య సందర్భంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ధర్మకర్త తలారితేజ మాట్లాడుతూ నిత్య అన్నదాన ఆశ్రమంలో వందలాది మంది భక్తాదులు భక్తాదులు వచ్చి అన్నప్రసాదాన్నీ స్వీకరించడం జరిగింది.మీరు కోరిన కోర్కెలు తీర్చే స్వామి అమ్మవారిని దర్శించి మీకు అనేక రకాలైన సమస్యలు బాధలు తొలగిం చుకోవాలని అష్టైశ్వర్య ఆయు



రారోగ్యాలు సుఖసంతోషాలు పొందాలని కోరుకున్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదానం మించిన ఎ దానం లేదు అని తెలిపారు. భక్తాదు లు లక్ష్మీనారాయణ స్వామిని సందర్శించి లక్ష్మీనారాయణ అనుగ్రహం పొందాలని కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త తలారితేజ ఆలయ అర్చకులు చెన్నకేశవ స్వామి రాకేష్ స్వామి శివరత్న మురళి ఆనందో అయ్యప్ప మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో సంపద సృష్టించి ఇస్తానన్న 20 లక్షల ఉద్యోగాల ఊసేది

సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్

**బద్వేల్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.60.000 ఉద్యోగాలలో కేవలం 16 వేల డీఎస్సీ ఉద్యోగాలకే పరిమితమయ్యాయి. మిగతా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల మాటేమిటి అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేలు ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పేర్కొన్నారు. గురువారం బద్వేలు పట్టణంలోని సిపిఐ ఆఫీసులో అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ బద్వేలు ఏరియా సమితి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడుగు మస్తాన్ మాట్లాడుతూ.....కూటమి ప్రభుత్వానికి ఏ ఏ ప్రభుత్వ శాఖల్లో ఏ ఏ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి అనే అంశం పైన కూటమి ప్రభుత్వానికి క్లారిటీ లేదన్నారు. గత ప్రభుత్వం చేసినటువంటి తప్పే కూటమి ప్రభుత్వం కూడా చేస్తుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి యువతను మోసం చేసిందని అధికారం వచ్చాక 16 వేల డీఎస్సీ పోస్టులకే పరిమితమైందని.మిగతా గ్రూప్ 1 గ్రూప్ 2. గ్రూప్ 4 విద్య రంగ ఉద్యోగాలు పోలీస్ మరియు డిఫెన్స్ ఉద్యోగాల సంగతేంటి అని. ఉద్యోగాలైనా కల్పిస్తాం లేదా నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఈరోజు నిరుద్యోగులను పూర్తిగా




మోసం చేసిందని వారన్నారు. యువత తమ డిగ్రీలను పూర్తిచేసుకుని కూలి పనులు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో దాపరించిందని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో వచ్చినటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని, కడపలో ఉక్కు పరిశ్రమ ఊసే రాష్ట్ర ప్రభుత్వం మరిచిందని అదేవిధంగా బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలంలో ఉన్నటువంటి సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీ నందు 60 శాతం మందికి స్థానికులకే ఉద్యోగాల కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే గత ప్రభుత్వం కి పట్టినగతే కూటమి ప్రభుత్వానికి కూడా పడుతుందని యువత పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఏఐవైఎఫ్ బద్వేల్ ఏరియా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం ఏఐవైఎఫ్ నాయకులు శంకర్, బ్రహ్మం, సుజన్ కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతనీటి సరఫరాపై కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

ఉదయం నుంచే సర్వే చేసిన కమిషనర్ రఘునాథ రెడ్డి

**బాపట్ల నవంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల పట్టణంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన సేవలపై గురువారం తెల్లవారుజాము నుంచే మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఒక్కో వార్డు మార్గదర్శక చర్యలతో సందర్శించి, ప్రతి విభాగం పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదట టీచర్స్ కాలనీ, ప్యాడ్డిసన్ పేట, ముఖ్య రహదారుల్లో జరుగుతున్న స్వీపింగ్ పనులను తనిఖీ చేసిన కమిషనర్, అక్కడ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి శుభ్రత పనుల్లో సమయపాలన, క్రమశిక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఉదయం మొదటి గంటలోనే రహదారులు శుభ్రంగా ఉండాలి ప్రజలకు అసౌకర్యం కలగకూడదు అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తదుపరి పట్టణ నీటి రిజర్వాయర్‌ను పరిశీలించి, నీటి సరఫరా రిజిస్టర్‌ను తనిఖీ చేసిన ఆయన, దిగువ ప్రాంతాలకు కూడా అంతరాయం లేకుండా నీరు చేరేందుకు ఇంజనీరింగ్ విభాగం ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. నీటి పంపిణీ వ్యవస్థను మరింత బలపరచాలి, ప్రజల అవసరాలు ముందే గుర్తించి చర్యలు తీసుకో వాలి అని సూచిం చారు. విజ లక్ష్మీపురం ప్రాంతంలో జరుగు తున్న రోడ్ మార్జిన్ పనులును పరిశీలి ంచిన అనం తరం, అన్నకాం



టీన్‌ను సందర్శించి ఆహారం రుచి, నాణ్యత, పరిశుభ్రతపై అల్పాహారం చేస్తున్న ప్రజల అభిప్రాయాలు స్వయంగా సేకరించారు. రిజిస్టర్‌ను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు అందించారు. పట్టణ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించడం పురపాలక సంఘం బాధ్యత అని, ప్రతి విభాగం తన పాత్రను బాధ్యతతో నిర్వర్తించాలనీ కమిషనర్ స్పష్టంచేశారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సమావేశం




**నవంబర్ 20 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఈ రోజు జిల్లా కేంద్ర గ్రంధాలయంలో నిర్వహించబడింది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిధులు గా మాజీ భూదాటి రాధాయ్య గారు, క్రెడాయి చైర్మన్ శ్రీ డి. రామకృష్ణ గారు, జిల్లా సైన్స్ వేదిక అధ్యక్షులు శ్రీ ఎం. సతీష్ కుమార్ హాజరై ఈ వారం రోజులలో వివిధ విజ్ఞాన దాయక పోటీలలో విజేతలయిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు, ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడుతూ జిల్లా లోని అరవై ఒక్క శాఖా గ్రంధాలయాలు మరియు గ్రామీణ గ్రంధాలయాలలో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందనియు వీటిలో జిల్లా వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారనియు, విద్యార్థులు గ్రంధాలయాలకు వెళ్లడం ఒక అలవాటుగా మార్చుకొన్నప్పుడు పోటీ పరీక్షలలో విజేతలు కావడం సులువవుతుందనీయు తెలిపారు, అలాగే ఎమ్మెల్సీ రాధయ్య గారు జిల్లా కేంద్ర గ్రంధాలయానికి యాభై పుస్తకాలు బహుకరించడం జరిగింది. మరొక అతిధి శ్రీ రామకృష్ణ గారు జిల్లా కేంద్ర గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు అవసరం అగు కాంపిటీటివ్ బుక్స్ సమకుర్చానున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు, చివరిగా జిల్లా కేంద్ర గ్రంధాలయం ఉప గ్రంథపాలకురాలు విద్యార్థని విద్యార్థులను వివిధ పోటీ లకు పంపించి నందుకు ఆయా స్కూళ్ల ఉపాధ్యాయులకు వారి తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసనారు, ఇంకా ఈ కార్యక్రమం లో స్థానిక గ్రంధాలయ సిబ్బంది మంజుల, ఈశ్వరమ్మ, సుజాత, మంజులత, ప్రసాద్, కృష్ణయ్య, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.... కుమార్ రాజా, కార్యదర్శి, జిల్లా గ్రంధాలయ సంస్థ, నెల్లూరు

## మున్సిపాలిటీ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలి:

కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసిం వలి




**ఏమ్మిగనూరు నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో చనిపోయిన కార్మికుల కుటుంబ పిల్లలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని 4 వ రోజు దీక్షను ప్రారంభించిన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖాసీం వలి. మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల పిల్లలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వకపోతే మున్సిపల్ ముట్టడిస్తాం :ఏఐటీయూసీ, ఐఫ్ టుయ్ అనంతరం చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులు చీపురలను చేతబట్టి సోమప్ప సర్కిల్ లో చెత్తను ఊడుస్తూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు రంగన్న, తిమోతి, వీరేష్ యాదవ్, విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

**నందవరం నవంబర్ 20(ప్రజా జ్యోతి ):** నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి బి. మహేష్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. పులివెందుల లో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు బి. మహేష్ ఎంపిక అయినం దుకు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణరాజు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఉమాపతి, అబ్దుల్ లతీఫ్, సూరజ్ మరియు ఎంపికైన విద్యార్థి అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బసవరాజు ,ఎల్లప్ప, శేఖరప్ప,, నరసన్న హనుమంతరావు



ప్రమీల , ఉమాదేవి, మద్దయ్య,రాఘవేంద్ర, రాజశేఖర్, నరసన్న, కోటేశ్వర చారి, కె. విజయలక్ష్మి, ధర్మన్న, రామకృష్ణ, వి.పరిమళ, రాజేష్ ,సుందర్ సి. సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన వైసిపి నేత మురళి రాజు

**కాకినాడ జిల్లా నవంబర్ 20( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో నియోజకవర్గ వైసీపీ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు గురువారం పర్యటించారు. మృతి



చెందిన కుటుంబాలను పరామర్శించడంతో పాటు ట్రస్ట్ నుండి చెక్కుల రూపంలో ఆర్థిక సాయం అందించారు. వొమ్మంగి గ్రామానికి చెందిన చుక్క చంటిబాబు ఇటీవల కాలంలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. నిరుపేద కుటుంబాలకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అదే గ్రామానికి చెందిన సారిపల్లి పోతురాజు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.

**దేశెట్టి రాములకు నివాళులు..**

ఒమ్మంగి గ్రామానికి చెందిన దేశెట్టి రాములు అకాల మరణం చందడంతో వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన మురళి రాజు రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంలో మురళి రాజు వెంట వైసీపీ సీనియర్ నాయకులు గంట గంగబాబు,దేశెట్టి సత్తిబాబు,దేశెట్టి ప్రకాష్, ముమ్మిడి వీరబాబు,గంట బుజ్జి,సుంకర తమ్మా రావు,గంట చిట్టిబాబు,దారా నూకరాజు,నార్లంక వెంకన్న బాబు,కొప్పన బుజ్జిబాబు, సుంకర దుర్గాబాబు,ముమ్మిడి రాంబాబు,కొప్పిరెడ్డి ఏసుబాబు,కొప్పిరెడ్డి శివాజీ, చెవల వెంకన్న బాబు,చుక్క పండు,ఎంపీటీసీ నానిపల్లి చంటి,యాళ్ల ఏసు ,కుదుముల శ్రీను వైసీపీ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి పంటలో ఉత్పాదకతను పరిశీలించిన - వ్యవసాయ డిప్యూటీ కమీషనరు బి.జె. బ్రహ్మ



**దువ్వూరు, నవంబర్ 20 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో ఉల్లి పంటలో ఉత్పాదకతను పరిశీలించుటకు న్యూఢిల్లీ వ్యవసాయ మంత్రిత్వ శాఖ నుంచి డిప్యూటీ కమీషనరు బి.జె. బ్రహ్మ మరియు ఇతర బృంద సభ్యులు మనోజ్,రాజీవ్ కుమార్, భార్గవ్ రాష్ట్ర ఉద్యాన కార్యలయం నుంచి జయదగ్ని కర్నూలు నుండి శరవణన్. గారు,జిల్లా ఉద్యాన అధికారి సతిష్ మరియు ఉద్యాన అధికారి సి.రామక్రిష్ణ సందర్శించారు. బి.జె బ్రహ్మ రైతులు అనుసరించు వ్యవసాయా పద్దతులను తెలుసుకొని ఉల్లీ ఉత్పాదకతను పెంచుటకు పాటించవలసిన పద్దతులను రైతుల ముఖాముఖి కార్యక్రమంలో చర్చించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎత్తుమడుల పద్ధతుల గురించి, ఎరువుల యాజమాన్యం గురించి, పంట కోత తరువాత తీసుకోవలసిన పద్ధతుల గురించి, మరియు ఉల్లి, గోదాముల గురించి తెలియజేశారు.రైతులు కెపి ఉల్లికి మైదుకూరులో యార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని, కె.పి ఉల్లి చిత్ర వానికి సబ్సిడీ ఇవ్వాలని మరియు కెపి ఉల్లి ఎగుమతి చేయుటకు మన రాష్ట్రానికి లైసెన్సు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు నరసింహులు, మాధవి,జెరూషా మరియు చిన్నసింగనపల్లి,మదిరేపల్లి,గొల్లపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠంలో ప్రారంభమైన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలు



**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ రాజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ 61వ పుట్టినరోజు సందర్భంగా బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీల జోరు కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యకుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సలహాలతో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో రేపు మధ్యాహ్నం బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం, భారీ కేక్ కట్ చేయడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోంది

### బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు


**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయకక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని అన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కెటిఆర్ ను ఎసిబి విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడంపై హరీశ్ రావు స్పందించారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సిఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కెటిఆర్ అక్రమ కేసులు పెట్టారని, స్థానిక ఎన్నికల్లో రాజకీయలబ్ధి కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మారుతి నాయి బ్రహ్మ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ కి సన్మానం



**గుత్తి నవంబర్ 20 ( ప్రజా జ్యోతి న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని నాయబ్రాహ్మణ సంఘ గుత్తి అధ్యక్షులు ని సన్మానించిన బీఎస్పీ పార్టీ నాయకులు రాయలసీమ ఇంచార్జ్ గద్దల నాగభూషణ గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ విజయ్ బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకుడు యం రామాంజనేయులు వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదవాలి అన్ని రంగాలలో ముందు ఉండాలని ఉద్యోగంలో గాని రాజకీయంలో గానీ వ్యాపారంగంలో గాని ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా అన్ని కులాలు సమానంగా ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన కులాలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భోజన సమాజ్ పార్టీ రాయలసీమ ఇంచార్జ్ గద్దల నాగభూషణం నియోజకవర్గ ఇన్చార్జ్ విజయ్ సీనియర్ నాయకుడు రామాంజనేయులు గుత్తి నాయబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామకృష్ణ గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ సాలప్ప కెబి రామకృష్ణ శ్రీనివాసులు కె.బి నారాయణస్వామి నాయ బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## డిజిటల్ అరెస్ట్ అంటే




**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఇటీవల చాలా మంది సైబర్ మోసగాళ్ల వల్ల డిజిటల్ అరెస్ట్ అనే పదం ఎక్కువగా వినిపిస్తోంది. ఇది నిజమైన చట్టపరమైన అరెస్ట్ కాదు. ఇది పూర్తిగా స్కాం / మోసం. డిజిటల్ అరెస్ట్ ఎలా జరుగుతుంది స్కామర్లు ఇలా చేస్తారు: ఫోన్ కాల్ / వీడియో కాల్ చేస్తారు వారు పోలీస్, సిబిఐ, ఆర్బిఐ, ఫెడ్ఎక్స్, సైబర్ సెల్ లాగా నటిస్తారు.మీకు భయపెట్టే మాటలు చెబుతారు.మీ ఆధార్ తో క్రైమ్ జరిగింది.మీ ప్యాకెట్‌లో డ్రగ్స్ దొరికాయి. మీ బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ అవుతుంది.తర్వాత వీడియో కాల్ ఓపెన్ చేయమని అంటారు. మీరు ఎక్కడికీ వెళ్లకుండా స్క్రీన్ ముందు కూర్చోవాలి అని చెప్తారు. ఇదే వారు “డిజిటల్ అరెస్ట్” అంటారు.చివరికి పేమెంట్ / ఫైన్ / సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో డబ్బులు అడుగుతారు. ఇది పూర్తిగా నకిలీ. పోలీస్‌లు ఇలాంటి డిజిటల్ అరెస్ట్ చేయరు.భారతీయ చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే పదం లేదు.వాట్సాప్/వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు.డబ్బులు అడగరు.మీకెవ్వరితోనూ మాట్లాడొద్దని చెప్పరు. మీకు డిజిటల్ అరెస్ట్ కాల్ వస్తే చేయాల్సినవి....కాల్‌ను వెంటనే కట్ చేయండి.ఎలాంటి డబ్బు పంపొద్దు మరియు ఎలాంటి వివరాలు ( ఓటిపి , బ్యాంక్, ఆధార్) ఇవ్వొద్దు..స్క్రీన్‌షేర్, వీడియోకాల్ చేయకూడదు. సైబర్ క్రైమ్ పోర్టల్లో కంప్లైంట్ చేయండి. 1930 హెల్ప్‌లైన్‌కి కాల్ చేయండి (సైబర్ మోసాల సహాయం)

## డిసెంబర్ 1 నుండి జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ కోర్సుకు ఉచిత శిక్షణ

**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా, స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్, ప్రొద్దుటూరు లో జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ కోర్సుకు 01-12-2025 నుండి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గురుమూర్తి రెడ్డి, జిల్లా నైపుణ్య అధికారి విజయ్ వినీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సాంకేతికతను ఉపయోగించి ఇండస్ట్రీ నిపుణుల ద్వారా శిక్షణ అందించి, అనంతరం అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు .ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్ మరియు డిగ్రీ ఉత్తీర్ణులు అయి ఉండాలి. అలాగే 18 సంవత్సరాల వయస్సు పైబడిన నిరుద్యోగ యువతీయువకులు అందరూ అర్హులు అని తెలిపారు. సంబంధిత కోర్సులో రిజిస్ట్రేషన్ కోసం నవంబర్ 19వ తేదీ నుండి 30వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా కోరుచున్నారు.మరిన్ని వివరాల కోసం 8886297300 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ అరుదైన అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కోట్ల హర్షవర్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాజీవ్ రెడ్డి



**ఏమ్మిగనూరు నవంబర్ 20(ప్రజా జ్యోతి ):** కర్నూల్ లో కోట్ల హర్షవర్ధన్ రెడ్డి”ని మర్యాద పూర్వకంగా కలిసిన వైయస్సార్సీపి ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త”కె. రాజీవ్ రెడ్డి కలిశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గఇంచార్జ్” అదిమలపు సతీష్ ,రాష్ట్ర కార్యదర్శి,సీనియర్ నాయకులు” జగన్ మోహన్ రెడ్డి”, నియోజకవర్గ యువ నాయకులు”పవన్ కళ్యాణ్ రెడ్డి”,వెంకట రెడ్డి,విఖ్యాత్ రెడ్డి,జాన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు నవంబర్ 20(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో దైవందిన్నే గ్రామంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పర్యటించారు. దైవందిన్నే గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం, రైతు సేవా కేంద్రం, అంగన్‌వాడి సెంటర్, అలాగే కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రాధమిక పాఠశాలను సందర్శించి, గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, గ్రామ సభ్యులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా పారిశుధ్యం మారని అధికారులు తీరు




**తాళ్లపూడి ,నవంబర్ 20 ,ప్రజాజ్యోతిజి** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో జూనియర్ కాలేజీ గోడలు చుట్టూ చెత్త చెదారంతో కాలేజీలో ఉన్న వందల మంది విద్యార్థులు మరియు కళాశాల చుట్టూ చుట్టూ ఉన్న ఇళ్లలోనికి దుర్వాసన వెదజల్లుతూ దోమలు ప్రబలి అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు పంచాయతీ అధికారులు గాని సంబంధిత అధికారులు గాని కాలేజీ చుట్టూ ఉన్న చెత్తను తొలగించి నిల్వ ఉన్న మురుగునీరు వెళ్లేలాగా చర్యలు చేపట్టి చేసి బ్లీచింగ్ చల్లినట్లయితే కొంత వరకు విద్యార్థుల మరియు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన వారవుతారని ప్రజలు కోరుతున్నారు అలాగే గ్రామంలో ఉన్న రిజిస్టర్ ఆఫీస్ దగ్గరలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఇండ్లలో వాడిన నీరు అంతా రోడ్డుపైకే వదిలేయడంతో అన్ని రకాల వ్యర్థాలు రోడ్డుపైకే వచ్చి డ్రైనేజీని తలపిస్తుంది ఆ దారిన వెళ్లాలంటే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించు కోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కళాశాల పరిసరాలను చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే పరిసరాలను శుభ్రపరచాలని ఆదేశాలు కూడా జారీ చేసి పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు అయినా గాని అధికారుల తీరులో మార్పు లేదు

## 24 నుంచి కడప జిల్లాలో వైయస్ జగన్ పర్యటన



**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఈనెల 24 నుంచి మూడు రోజులపాటు కడప జిల్లాలో వైయస్ జగన్ పర్యటిస్తున్నట్లు సమాచారం ఈ మేరకు జిల్లాలో పార్టీ ముఖ్య నాయకులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. సోమ,మంగళ, బుధవారాలలో ఆయన పులివెందులతోపాటు పలు ప్రాంతాల్లో పర్యటిస్తారని, జగన్ పర్యటన వివరాలు అధికారికంగా రావాల్సి ఉందని వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పుట్టా



**నవంబర్ 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుని తిరుగు ప్రయాణంలో కడప ఎయిర్పోర్ట్ నందు జిల్లా సహచర ఎమ్మెల్యే లతో మర్యాదపూర్వకంగా కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.

# ఎమ్మెల్యే సంజయ్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాలి

### లేదా పార్టీకి రాజీనామా చేయాలి

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**జగిత్యాల :** జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాలి లేదా పార్టీకి రాజీనామా చేయాలని జగిత్యాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత -సురేష్ డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈసందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ఇటీవల జగిత్యాల నియోజకవర్గం బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త నారపాక రవీందర్ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కీ బిఆర్ఎస్ కండువా కప్పడానికి ప్రయత్నిస్తే పోలీస్ వారు అరెస్ట్ చేయడాన్ని ఖండించారు.ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారలేదని మీరు అంటారు.. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదం టారు... పార్టీ మారకపోతే బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నంటూ. మా పార్టీ కార్యకర్తలతో తిరుగు ఏవరిని మోసం చేస్తున్నారన్నారు.మీ ముఖ్యమంత్రి అబద్దాల పుట్ట ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్న విషయం అందరికి తెలుసు... తెలంగాణ సాధించిన కేసీఆర్ ని నోటికొచ్చిన మాటలు మాట్లాడటం... ప్రజలను రెచ్చగొట్టి జూబ్లీహిల్స్ గెలిచినట్లు, అమలు కానీ హామీలు... ప్రజలను మోసం చేస్తూ గెలుస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉంది ఒక సారి ఆలోచించండి.. ఎన్ని రోజులు మోసపోతారని... గ్రామ పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయిని.. కాంగ్రెస్ పార్టీ మళ్ళీ మోసం చేస్తుందన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారలేదు అంటున్నారు కాబట్టి ఇప్పుడే జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి రావాలని మీకు కండువా కప్పడానికి సిద్ధంగా ఉన్నామని మా సవాల్ ని స్వీకరించి ఎమ్మెల్యే కు కొరారు. ఆనంతరందావ వసంత -సురేష్ మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరి అనర్హత వేటు పడుతుందని.. నేను కాంగ్రెస్ లో చేరలేదు సభ్యత్వం తీసుకోలేదని.. బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నానని అంటున్నారని ఆరోపించారు.. బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లకు ఎమ్మెల్యే రావాలని, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తే మీ ఆధ్వర్యంలో మీ అనుచరులు గెలుపు సంబరాలు ఎందుకు జరుపుకున్నారని ప్రశ్నించారు.ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని.. మీరు బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నట్లయితే పార్టీ కార్యాలయానికి కు రావాలన్నారు.తాళ్ల ధర్మారం లో నారపాక రవీందర్ ను బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాలని కోరిననీదుకు పోలీస్ నిర్బంధాన్ని దావా వసంత ఖండించారు..మేము ఎమ్మెల్యే సంజయ్ కు సవాల్ విసురుతున్నామని మీరు వచ్చి కండువా కప్పుకోవాలని లేదంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివాకేసరి బాబు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, అర్బన్, రూరల్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్,ఆయిల్నేని ఆనంద్ రావు, నాయకులు ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, నీలి ప్రతాప్, హరీష్ కల్లూరి తదితరులు పాల్గొన్నారు.

## యాక్షన్ అవతార్‌లో నాగచైతన్య.. ఎన్‌సీ 24 బీటీఎస్ వీడియో చూస్తే గూస్‌బంప్స్ అంతే..!



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగ చైతన్య ప్రస్తుతం విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ వర్మ దండుతో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఎన్‌సీ 24 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం మైథలాజికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రానికి సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఎన్‌సీ 24 బీటీఎస్ మేకింగ్ వీడియోను విడుదల చేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నవంబర్ 23న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. నాగచైతన్య కెరీర్‌లో ఇదివరకెన్నడూ చేయని స్టంట్స్ చేయబోతున్నాడని బీటీఎస్ వీడియో చెప్పేస్తుంది. ఈ సినిమా కోసం కథలో చాలా కీలకమైన రంగురంగుల కోటను భారీ బడ్జెట్‌తో ప్రత్యేకంగా నిర్మించినట్టు అర్థమవుతోంది. ఈ కోట సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు విజువల్స్ చెబుతున్నాయి.

## గ్లామర్ క్వీన్ ట్రెడిషనల్ లుక్



ప్రస్తుతం సోషల్ మీడియాలో హీరోయిన్స్ ఎక్కువగా యాక్టివ్ గా ఉంటున్నారు. సినిమా అప్డేట్స్ షేర్ చేస్తుంటారు. అలాగే రోజూ క్రేజీ క్రేజీ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంటారు. గ్లామర్ మోడ్రన్ లుక్ లో అరాచకం సృష్టించడమే కాదు.. అప్పుడప్పుడు ట్రెడిషనల్ లుక్ లోనూ కట్టిపడేస్తుంటారు. తాజాగా ఓ బ్యూటీ లేటెస్ట్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతోమంది హీరోయిన్స్ వస్తుంటారు. ఒకటి రెండు చిత్రాలతోనే స్టార్ డమ్ సంపాదించుకున్న తారలు ఉన్నారు. మరికొందరు తొలి సినిమాతోనే భారీ డిజాస్టర్ ఖాతాలో వేసుకుంటారు. దీంతో ఆ తర్వాత ఊహించని విధంగా తెలుగు చిత్రాలకు దూరమవుతుంటారు. హిందీ, కన్నడ, మలయాళీ భాషలకు చెందిన అమ్మాయిలు తెలుగులో కథానాయికలుగా దూసుకుపోతుంటారు. పైన ఫోటోలో రాజకుమారిలా ముస్తాబైన ఈ హీరోయిన్ తెలుగు సినిమాతోనే నటిగా తెరంగేట్రం చేసింది. కానీ అందం, అభినయంతో మెప్పించినప్పటికీ అదృష్టం మాత్రం కలిసిరాలేదు. ఆమె నటించిన తొలి చిత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యింది. దీంతో బాలీవుడ్ షిఫ్ట్ అయిన ఈ అమ్మడు .. అక్కడే బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో నటిస్తూ స్టార్ డమ్ సంపాదించుకుంది. ఈ అమ్మడు కుర్రవాళ్ల హాట్ ఫేవరేట్. తెలుగులో కేవలం రెండు సినిమాల్లో నటించింది. ఫస్ట్ మూవీ అట్టర్ ఫ్లాప్ కాగా.. సెకండ్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టయ్యింది. అయినప్పటికీ తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.3 కోట్ల వరకు వసూలు చేస్తుంది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ మరెవరో కాదు.. బీటౌన్ బ్యూటీ దిశా పటానీ. తెలుగులో లోఫర్ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. వరుణ్ తేజ్ నటించిన ఈ మూవీ అంతగా ఆకట్టుకోలేదు. దీంతో హిందీలో వరుస సినిమాలు చేస్తూ అక్కడే బిజీ అయ్యింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ జోడిగా కల్కి చిత్రంలో నటించింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. కల్కి సినిమా దాదాపు 1000 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇటీవల సూర్య జోడిగా కంగువ చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అమ్మడు చీరకట్టులో మరింత అందంగా మెరిచింది.

## రచయిత హత్య నేపథ్యంలో అర్జున్ సర్జా 'మఫ్టీ పోలీస్'

ఐశ్వర్యా రాజేశ్ లీడ్ రోల్స్‌లో నటించిన తమిళ చిత్రం 'తీయవర్ కులై నడుంగ'. ఈ పోలీస్ ఇన్వెస్టిగేషన్ మూవీ తెలుగులో 'మఫ్టీ ?ోలీస్' టైటిల్‌తో రేపు రిలీజ్ కానుంది. దినేష్ లక్ష్మణన్ దర్శకత్వంలో రూ?ందిన ఈ చిత్రాన్ని తెలుగులో శ్రీలక్ష్మిజ్యోతి క్రియేషన్స్ ద్వారా ఏఎన్ బాలాజీ విడుదల చేస్తున్నారు. "ఒక రచయిత హత్య నేపథ్యంలో పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందింది. ఇటీవలి కాలంలో కొందరు పిల్లలకు ఇబ్బందిగా మారిన ఆటిజం వ్యాధి గురించి కూడా ఈ సినిమాలో చర్చించడం జరిగింది. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది" అని చెప్పారు ఏఎన్ బాలాజీ.





## ఆ విమర్శలు చాలా వేదనకు గురిచేస్తున్నాయి: కయాదు లోహర్



నటీనటులు ప్రశంసలనే కాదు విమర్శలను ఎదుర్కోక తప్పదు. అలా అభినందనలకు ఉప్పొంగేవారు, విమర్శలను మాత్రం తట్టుకోలేరు. ఇది వాస్తవం. ఇప్పుడు నటి కయాదు లోహర్ పరిస్థితి కూడా ఇలాంటిదే. 2021లో కథానాయకిగా ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు కన్నడం, మలయాళం, తెలుగు, మరాఠీ, బెంగాలీ భాషల్లో నటిస్తూ పాన్ ఇండియా నాయకిగా పేరు తెచ్చుకుంటున్నారు. అయితే తమిళంలో నటించిన డ్రాగన్ చిత్రానికి ముందు ఈ భామకు అంత పేరు లేదు. ఎప్పుడైతే ప్రదీప్ రంగనాథ్‌తో డ్రాగన్ చిత్రంలో నటించారో అప్పటి నుంచి ఒక్క సారిగా స్టార్ హీరోయిన్ స్థాయికి చేరుకున్నారు. ప్రస్తుతం తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం భాషల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. కాగా ఇటీవల ఒక నటి బరువుపై జరిగిన చర్చలో తలదూర్చిన కయా దు లోహర్‌పై కూడా విమర్శలు రావడం మొదలెట్టాయి. దీంతో తనను టార్గెట్ చేస్తున్నారని ఈ అమ్మడు వాపోతున్నారు. దీని గురించి కయాదు లోహర్ ఓ యూట్యూట్ ఛానల్‌కు ఇచ్చిన భేటీలో తన గురించి జరుగుతున్న విమర్శలు చాలా వేదనకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక సంప్రదాయబద్ధమైన కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయిని తానని అన్నారు. తన గురించి వెనుక విమర్శించినా బాధపడకపోయినా అది తనను వేధిస్తూనే ఉంటుందన్నారు. అసలు తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కాగా ప్రస్తుతం ఈ భామ తమిళంలో నటుడు అధర్వకు జంటగా నటిస్తున్న ఇదయం మురళి అనే చిత్రం త్వరలో తెరపైకి రావడానికి సిద్ధం అవుతోంది. అదే విధంగా జీవీ ప్రకాశ్‌కు జంటగా ఆమ్మార్టల్ అనే చిత్రం నిర్మాణ దశలో ఉంది. కాగా నటుడు శింబు సరసన ఒక చిత్రంలో నటించనున్నారు.అదే విధంగా నటుడు దనుష్‌కు జంటగా నటించనున్న చిత్రానికి లబ్బర్ బంతు చిత్రం ఫేమ్ తమిళరసన్ పచ్చముత్తు దర్శకత్వం వహించనున్నారు. వీటితో పాటూ కన్నడం, తెలుగు, మలయాళం భాషల్లోనూ ఒక్కో చిత్రంలో నటిస్తున్నారు.

## సినిమాలో ఆంధ్ర కింగ్ నేను కాదు.. ఉపేంద్ర షాకింగ్ ట్విస్ట్



టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్న చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రామ్ టాప్ హీరో ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో రామ్ అండ్ ఉపేంద్ర టీం ప్రమోషనల్ ఇంటర్వ్యూలతో బిజీగా ఉంది.రియల్ ఆంధ్ర కింగ్ ఎవరనే దానిపై వస్తున్న పుకార్లపై ఉపేంద్ర స్పష్టత ఇచ్చాడు. 'ఆంధ్ర కింగ్ నేను కాదు. రామ్ పోతినేని కూడా కాదు. సినిమాలో మరో వ్యక్తి ఉన్నాడు అతడే నిజమైన ఆంధ్ర కింగ్..' అని చెప్పాడు ఉపేంద్ర. సినిమాలో ఆంధ్ర కింగ్ అంటే ఉపేంద్రనే అని ఇప్పటిదాకా ఫిక్సయిన వారికి.. ఈ కన్నడ స్టార్ యాక్టర్ చేసిన తాజా కామెంట్స్ క్యూరియాసిటీని పెంచేస్తున్నాయి. ఇంతకీ ఆ మూడో వ్యక్తి ఎవరని తెగ ఆలోచించడం మొదలుపెట్టేశారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరనేది మాత్రం సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ట్విస్ట్‌తో మేకర్స్ సినిమాపై మరింత అంచనాలు పెంచేస్తున్నారు. ఈ చిత్రంలో సూర్యకుమార్ అభిమాని పాత్రలో రామ్ నయా అవతార్‌లో కనిపించబోతున్నట్టు విజువల్స్ క్లారిటీ ఇచ్చేశాయి. ఈ మూవీలో రావు రమేష్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. మైవత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.



## ఓటీటీకి తెలుగు ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ సిరీస్.. ఎక్కడ చూడాలంటే?

ఓటీటీ ప్రియులను అలరించేందుకు మరో సరికొత్త ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ వచ్చేస్తోంది. టాలీవుడ్‌లో తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్. ఈ వెబ్ సిరీస్‌కు జస్విని దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని మేకర్స్ రివీల్ చేశారు. ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్ సిరీస్ వచ్చేనెల 5 నుంచి ప్రముఖ ఓటీటీ ఆహాలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అయితే ప్రతి శుక్రవారం కొత్త ఎపిసోడ్ ప్రసారం కానుందని తెలిపారు. తెలుగుతో పాటు తమిళంలోనూ అందుబాటులో ఉండనుంది. కాగా.. ఈ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌లో అశ్విన్, శ్రీతు, గురు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే ఫస్ట్ లుక్ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ టీజర్ చూస్తే ధూల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే హత్యల నేపథ్యంలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com